Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 302 పేజీలు 8 వెల : 5 గురువారం 03 ఏప్రిల్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



# నూతన ఆవిష్కరణలకు ఎపి హబ్ కావాలి

**రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు సహకరించండి**

**పెట్టుబడులతో ముందుకు వస్తే అభివృద్ధి సాధ్యం**

**పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలతో భేటీలో చంద్రబాబు**

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్'ని తీర్చిదిద్దేందుకు... 'వన్ ఫ్యామిలీ- వన్ ఎంటర్‌ప్రెన్యూర్' సంకల్పాన్ని నిజం చేసేందుకు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు, ప్రొఫెసర్లు, మేధావులు ముందుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తగా పారిశ్రామిక వేత్తలు రావాలని, నూతన ఆవిష్కరణలకు ఏపీ హబ్ కావాలని, అదే స్థాయిలో పెట్టుబడులు కూడా ఆశిస్తున్నామని అన్నారు. అందిరిలో స్ఫూర్తి నింపేందుకే ఇన్నోవేషన్‌కు హబ్‌కు రతన్ టాటా వంటి గొప్ప వ్యక్తి పేరు పెట్టామని చెప్పారు. బుధవారం సచివాలయంలో పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, విద్యావంతులతో 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' గురించి ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఆర్టీఐహెచ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న టాటా గ్రూపు, టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ సహా మరికొందరు ప్రముఖులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. భారతీయులు దేశవిదేశాల్లో ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగారని, అలాగే తలసరి ఆదాయంలోనూ విదేశీయులు కన్నా ఎక్కువ ఆర్జిస్తున్నారని, వారిలో 30 శాతం తెలుగు ప్రజలు ఉన్నందుకు తనకు గర్వంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. నిజానికి ఇప్పుడు తెలుగు ప్రజలు ఈ స్థాయికి చేరుకోవడానికి తాను మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు తీసుకువచ్చిన సంస్కరణల ఫలితమని చెప్పారు. సీఐఐ సమావేశాలు నిర్వహించడం, ఇంజినీరింగ్ కాలేజీలు నెలకొల్పడం, మైక్రోసాఫ్ట్ సహా ప్రముఖ కంపెనీలు ఏర్పాటయ్యేలా చూడటంతో హైదరాబాద్ దశ-దిశ మారిపోయిందన్నారు. నాడు హైదరాబాద్‌ను ఐటీ- హబ్ చేసినట్టు-గానే, ఇప్పుడు అమరావతిని క్వాంటమ్ వ్యాలీ చేయాలనేది తన సంకల్పంగా చెప్పారు. అలాగే 'వన్ ఫ్యామిలీ - వన్ ఐటీ- ప్రొఫెషనల్' అని గతంలో తాను చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలు

ఇచ్చాయని గుర్తు చేశారు. భారతీయులు ఎక్కడ ఉన్నా ఆయా ప్రాంతాలను, అక్కడ పరిస్థితులను ఆకళింపు చేసుకుని ప్రతిభతో రాణిస్తున్నారని అన్నారు. దూరం అనేది ప్రపంచంలో ఒక సమస్య కాదన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు అడుగులు వేశామన్నారు.



# ఎమ్మెల్సీగా నాగబాబు ప్రమాణం

## అభినందించిన మంత్రి అచ్చన్నాయుడు

అమరావతి: జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు శాసన మండలి సభ్యునిగా బుధవారం శాసన మండలి చైర్మన్ శ్రీ మోషేన్ రాజు సమక్షంలో ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. గత మార్చి నెలలో జరిగిన శాసన సభ్యుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా పోటీకి దిగిన నాగబాబు శాసన మండలి సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనలకు అనుగుణంగా బుధవారం శాసన మండలిలో ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నాగబాబుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు , శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ , ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు , నల్లమిల్లి రామకృష్ణారెడ్డి , ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ , మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయ భాను తదితరులు శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం నాగబాబు మర్యాదపూర్వకంగా సిఎ చంద్రబాబును కలిశారు.



2లో..

# తెలంగాణలో ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

**ఏప్రిల్ 30 వరకు పెంచుతే ఆదేశాలు**





2లో..

# లోక్‌సభలో వక్ఫ్ చట్ట చట్టసవరణ బిల్లు

12 గంటల పాటు సుదీర్ఘ చర్చ అనంతరం అర్ధరాత్రి దాటిన తర్వాత బిల్లు ఆమోదం కోసం స్పీకర్ ఓం బిర్లా ఓటింగ్ నిర్వహించారు. అనుకూలంగా 282 మంది సభ్యులు ఓటు వేయగా.. 232 మంది సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. భాజపా నేతృత్వంలోని ఎన్డీయే పక్షాలు, ప్రతిపక్ష ఇండియా కూటమిలోని ప్రధాన పార్టీలు తమ ఎంపీలు అందరికీ విప్ జారీ చేసిన విషయం తెలిసిందే. గురువారం వక్ఫ్ బిల్లు రాజ్యసభకు వెళ్లనుంది. ఈ బిల్లుపై చర్చకు ఎగువసభలో 8 గంటల సమయాన్ని కేటాయించారు.

**చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు**

**లేకుంటే పార్లమెంట్ స్థలం కూడావక్ఫ్‌దే అంటారు**

**కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు**



2లో..

# క్లైమాక్స్‌కు చేరిన చంద్రబాబు మోసాలు

**సూపర్ సిక్స్ పథకాలకు నిధులు లేవంటూ అబద్ధాలు**

**తెల్ల రేషన్ కార్డుదాల సంఖ్యను తగ్గించే ఎత్తులు**

**స్థానిక ఎన్నికల్లో వేలుపెట్టి భంగపడ్డ టిడిపి**

**స్థానిక ప్రజాప్రతినిధులతో వైకాపా అధినేత జగన్**



మృతురాలు లక్ష్మి దీపిక

# విశాఖలో ప్రేమోన్మాది దాడిలో తల్లి మృతి

**కూతురు పరిస్థితి విషమం..ఆస్పత్రిలో చికిత్స**

**నిందితుడని గంటల్లోనే పట్టుకున పోలీసులు**

**ఘటనపై సిఎం బాబు, మంత్రి అనిత దిగ్ర్భాంతి**



2లో..

# ఆడుదాం ఆంధ్రాలో ఎక్కడా అవినీతి లేదు

**ఎన్ని కేసులు పెట్టుకున్నా భయపడేది లేదు**

**అరెస్ట్ చేసి సంబరాలు చేసుకోవడమే మీ లక్ష్యమా**

**మాజీమంత్రి ఆర్‌కె రోజా ఘాటు వ్యాఖ్యలు**

# ప్రకాశం జిల్లాను గుండెల్లో పెట్టుకుంటాం

**అభివృద్ధిలో ముందుకు నడిపిస్తాం**

**కనిగిరిలో సీబీజీ ప్లాంట్ భూమిపూజలో లోకేశ్**

ఒంగోలు: ప్రకాశం జిల్లాని గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేస్తామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. కనిగిరి నియోజకవర్గంలో సీబీజీ ప్లాంట్ కు భూమి పూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతు.. ప్రకాశం జిల్లా అంటే గుర్తుకొచ్చేది పౌరుషం, ప్రేమ.. 2019లో ఎదురు గాలి ఉన్నా నాలుగు సీట్లు గెలిపించారు.. 2024లో 10 సీట్ల లో గెలిపించారు. అమరావతి రాజధానిగా అందరి ఆమోదంతో



ప్రకటించాం.. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది.. వాటాలు ఇవ్వలేదని రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు తరిమేశారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి తెచ్చిన ప్రాజెక్టు గురించి చెప్పమని పులివెందుల ఎమ్మెల్యే కి సవాల్ చేశాను.. కానీ పులివెందుల ఎమ్మెల్యే నుండి సౌండ్ లేదు.. ఐదు సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చాము. మా బ్రాండ్ సిబిఎన్.. ఎన్నికల్లో సైకో పాలనకి బైబై చెప్పారు.. రాష్ట్రానికి అనేక కంపెనీ రాబోతున్నాయి.. రిలయన్స్ ఫౌండేషన్ ధీరుబాయి అంబానీ, సీఎం చంద్రబాబు కి మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి.. ఏపీ అంటే స్పీడ్ ఆఫ్ బిజినెస్ అని చూపిస్తాం.. కంప్రెస్డ్ బయో గ్యాస్ ఎ÷-లాంట్ లు ఏపీలో పెట్టేందుకు రిలయన్స్ ముందుకు వచ్చిందని తెలిపారు. మొదటి ప్లాంట్ నిర్మాణం కనిగిరిలో చేస్తున్నాం.. ఈ పెట్టుబడుల ద్వారా ఏపీలో 2.50లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.. కనిగిరిలో యువగళంలో ఇచ్చిన మొదటి హామీని నిలబెట్టు కున్నాను. సిబిజి ఎ÷-లాంట్ వలన రైతులకు మేలు జరుగుతుంది.

# క్లైమాక్స్‌కు చేరిన చంద్రబాబు మోసాలు

**అమరావతి:** చంద్రబాబు మోసాలు క్లైమాక్స్‌కు చేరుకుంటున్నాయని, పి-4 అనే కొత్త మోసాన్ని మొదలుపెట్టాడని, మరోసారి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఫైర్ అయ్యారు.. వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో సమావేశమైన ఆయన. కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. సమాజంలో ఉన్న 20 శాతం పేదవాళ్ల బాగోగులకు 10 శాతం మందికి అప్పగిస్తాననడం దారుణమన్నారు. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు ఎన్ని ఉన్నాయో చంద్రబాబుకు తెలుసా అన్నారు. రాష్ట్రంలో 1.61 కోట్ల కుటుంబాలు ఉంటే

అందులో 1.48 కోట్ల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డుదారులు ఉన్నారు. వీరంతా దారిద్య్రరేఖకు దిగువన ఉన్నారు. రాష్ట్రంలో ఆదాయ పన్ను కట్టేవారు ఎంతమంది ఉన్నారో చంద్రబాబుకు తెలుసా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో 8.6 లక్షల మంది ఇన్‌కంట్యాక్స్ కడుతున్నారు. ఆయన చెప్పిన ప్రకారం.. ఈ 1.48 కోట్ల మంది కుటుంబాలను 8.6 లక్షల మందికి అప్పగించాలి కదా? ఇన్ని రకాలుగా మోసాలు చేస్తాడు చంద్రబాబు. చివరకు చంద్రబాబు మీటింగ్‌ల నుంచి ప్రజలు వెళ్లిపోతున్నారు. చంద్రబాబుకు అన్నీ తెలుసు.. కానీ, కావాలనే మోసం చేస్తాడు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గురించి అడిగితే రాష్ట్రం అప్పుల పాలు అంటాడు అంటూ ఎద్దేవా చేశారు. ప్రజలకు సమస్యలు వస్తే వాటి పరిష్కారంకోసం తపించే ప్రభుత్వం రావాలని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని తెలిపారు.. మాటచెప్తే.. ఆ మాటమీద నిలబడే ప్రభుత్వంకోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు.. ఇక, మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉందని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల సమావేశంలో వ్యాఖ్యానించారు.. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని.. నేను అలాగే ఉంటాను, పార్టీకూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను అన్నారు. ఉప ఎన్నికల్లో మీరు చూసిన తెగువకు, ధైర్యానికి




హాట్సాఫ్.. మరో 50 చోట్ల ఎన్నికలు జరిగితే, 39 స్థానాలు వైయస్సార్‌సీపీ గెలిచింది.. కార్యకర్తలు తెగింపు చూపారు. తెలుగుదేశం పార్టీకి ఈ స్థానాల్లో ఎక్కడా గెలిచే నంబర్లు లేవు... వారికి సంఖ్యాబలం లేనే లేదు. కానీ, భయాందోళనల మధ్య ఎన్నికలు నిర్వహించాలనుకుంది. పోలీసులతో భయపెట్టి, బెదిరించారు. ఇన్ని సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నానని చెప్పుకుంటున్న చంద్రబాబుకి బుద్ధిలేదు అని విమర్శలు చేశారు. వాస్తవంగా ఈ ఎన్నికలను టీడీపీ వదిలేయాలి. కానీ, అధికార అహంకారంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని చూశారు. నిజం ఇది ధర్మమేనా? న్యాయమేనా? అని ప్రశ్నించారు.. చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తోంది. ఈ 11 నెలల కాలంలో ఎక్కడా ఒక నాయకుడిలా చంద్రబాబు వ్యవహరించలేదు. ప్రజలకిచ్చిన హామీల విషయంలో మోసం చేశారు. 143 హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టారు. చంద్రబాబు పాలనలో అబద్ధాలు, మోసాలే కనిపిస్తున్నాయని దుయ్యబట్టారు..

వైయస్సార్‌సీపీ పాలనలో ఏదో ఒక బటన్ నొక్కేవాళ్లం.. ఏదోరూపంలో ప్రతి కుటుంబానికీ మంచి జరిగింది అన్నారు జగన్.. ఇప్పుడు ప్రజల్లోకి కార్యకర్తలను పంపే పరిస్థితి చంద్రబాబుకు లేదు. తిరుపతి మున్సిపల్ ఉప ఎన్నికల్లో జరిగిన అక్రమాలను ప్రజలంతా చూశారు. విశాఖపట్నంలో కూడా అవిశ్వాస తీర్మానం పెట్టి, అక్కడ అక్రమాలు చేస్తున్నారు. మన కార్పొరేటర్లను కాపాడుకునే ప్రయత్నం మనవాళ్లు చేశారు. 40 వ వార్డు కార్పొరేటర్ ఇంటికి వెళ్లి.. ఆయన భార్యను భయపెట్టే ప్రయత్నం పోలీసులు చేశారు. రామగిరిలో 10 ఎంపీటీ-సీల్లో 9కి వైయస్సార్‌సీపీవే. కానీ అక్కడ ఎన్నిక జరగనీయకుండా అడ్డుకుంటున్నారు. భద్రత పేరుతో పోలీసులు తీసుకెళ్లి.. దారి మళ్లించి, స్వయంగా ఎస్సై.. ఎంపీటీ-సీలను కిడ్నాప్‌చేసే పరిస్థితి. అప్పటికీ వినకపోతే, ఏకంగా మండల కార్యాలయంలో నిర్బంధించి బైండోవర్ చేశారు. అంతటితో ఆగకుండా లింగమయ్య అనే బీసీ నాయకుడ్ని చంపేశారు. ప్రతి నియోజకవర్గంలో చంద్రబాబు ఇలాంటి దారుణాలు చేయిస్తున్నారు. ప్రభుత్వం అంటే ఇలాంటి పాలన చేస్తుందా? చంద్రబాబు సొంత నియోజకవర్గంలో 16కు 16 ఎంపీటీ-సీలు మనవాళ్లే. ఆరుగుర్ని ప్రలోభపెట్టి.. తీసుకెళ్లిపోయాడు. 9 మంది వైయస్సార్‌సీపీతోనే ఉన్నారు. వారిని ఎన్నికల కేంద్రానికి వెళ్లనీయకుండా పోలీసులు, టీ-డీపీ వాళ్లు అడ్డుకున్నారు. కోరం లేకపోయినా.. గెలిచామని డిక్లేర్ చేయించుకున్నారని ఆరోపించారు.. రాష్ట్రానికి సీఎం, కుప్పంకు ఎమ్మెల్యే చంద్రబాబే.. అయినా సరే.. ఒక చిన్నపదవికోసం ఇన్ని దారుణాలు చేశారు అని

మండిపడ్డారు జగన్.. ఈ ఎన్నికల్లో నా చెల్లెమ్మలు, నా అక్కలు మరింత గట్టిగా నిలబడ్డారు. దీనికి నేను గర్వపడుతున్నాను. ఇలాంటి ఘటనలు జరుగుతున్న పార్టీ ప్రజాప్రతినిధులు గట్టిగా నిలబడి స్ఫూర్తిని చూపించారు. వీరు చూపించిన స్ఫూర్తి చిరస్థాయిగా ఉంటు-ంది. కష్టకాలంలో పార్టీ పట్ల మీరు చూపించిన నిబద్ధతకు మీ జగన్ ఎప్పుడూ రుణపడి ఉంటాడు. రాబోయే రోజులు మనవి.. కళ్లు మూసుకుంటే మూడేళ్లు గడిచిపోతాయి. వైయస్సార్‌సీపీ అఖండ మెజార్టీతో గెలుస్తుంది. ఈసారి కార్యకర్తలకోసం కచ్చితంగా పార్టీ నిలబడుతుంది. కోవిడ్ కారణంగా నేను కార్యకర్తలకు చేయాల్సినంత చేయలేకపోవచ్చు. జగన్ 2.క్ష దీనికి భిన్నంగా ఉంటుంది. కార్యకర్తలకోసం గట్టిగా నిలబడతాను అని హామీ ఇచ్చారు.

# లోక్‌సభలో వక్ఫ్‌చట్ట చట్టసవరణ





న్యూఢిలీ: వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రాయాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవరణ జరగకుంటే...పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. అయితే ఈ వక్ఫ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ ఆస్తిగా చెబుతారని అన్నారు. బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. అందులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. 1954లో తొలిసారి వక్ఫ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్ ఉభయ సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి. మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఈ బిల్లు తీసుకుని రాకపోతే.. కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ ఆస్తిగా పేర్కొంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ స్పందనకు గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ చేసిన వ్యాఖ్యలు కారణం. దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ ఆస్తికి సంబంధించినవని అజ్మల్ అప్పట్లో వాదించారు. వక్ఫ బిల్లు ముస్లిం సమాజానికి చెందిన మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదు. ఇది కేవలం ఆస్తుల నిర్వహణకు సంబంధించిన విషయం మాత్రమే. ఈ బిల్లుకు మద్దతిచ్చేవారు, వ్యతిరేకించే వారు ఎప్పటికీ గుర్తుండిపోతారు. పేద ముస్లింలకు వక్ఫ ఆస్తులను ఉపయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతి కోసం మోదీ ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారు. వీలైనంత త్వరగా దీనికి ఆమోదం లభించాలని ఆ వర్గంలోని పేదలు కోరుకుంటున్నారు. అలాగే రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరు. ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు వారి హక్కులు దక్కుతాయి. ప్రభుత్వ భూమి విషయంలో వివాదం తలెత్తితే కలెక్టర్ కంటే పైస్థాయి వ్యక్తి తీర్పు ఇవ్వాలంటూ జేపీసీ చేసిన ప్రతిపాదనను మేం అంగీకరించాం అని రిజిజు స్పష్టత ఇచ్చారు. మరోవైపు విపక్షాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లుకు వ్యతిరేకంగా కోల్‌కతాలో మార్చ్ జరిగింది. ఇక ఈ వక్ఫ బోర్డు విషయంతో తాము క్లియర్‌గా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఆ క్రమంలో కేంద్ర, రాష్ట్ర వక్ఫ బోర్డ్‌లలో ఇద్దరు ముస్లిమేతర వ్యక్తులు ఉండాలని నిర్ణయించామన్నారు. అలాగే ఈ వక్ఫ బోర్డులల్లో ముస్లిం మహిళలకు చోటు- ఉండడం లేదని తెలిపారు. దీంతో ఈ బోర్డుల్లో ఇద్దరు ముస్లిం మహిళలకు స్థానం కల్పిస్తామన్నారు. మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాదిలో జరగనున్నాయని.. ఆ రాష్ట్రంలో 17 శాతం మైనార్టీల ఓట్లు- ఉన్నాయి. అందుకోసమే ఈ బిల్లును తీసుకు వస్తున్నారంటూ ప్రతిపక్షాలు ఆరోపణ చేస్తున్నాయి. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ్ గోగోయ్ మాట్లాడుతూ..

ఈ బిల్లుపై తప్పు దొవ పట్టించే ప్రయత్నా న్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతేకాకుండా.. ఈ బిల్లు సవరణలు సమర్పించడానికి ఒక ఏడాది ముందు, 2023లో జరిగిన పార్లమెంటరీ కమిటీ- నాలుగు సమావేశాలు జరిగాయని.. వాటిలో దేనిలోనూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ బిల్లును ఎందుకు ప్రస్తావించలేదని కేంద్ర ప్రభుత్వాన్ని రంజన్ గొగోయ్ సూటిగా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పై విధంగా స్పందించారు.

# తెలంగాణలో ఎల్‌ఆర్‌ఎస్ గడువు పెంపు

హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లింపు గడువును ఈ మాసాంతానికి అంటే.. ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచుతూ ప్రభుత్వం బుధవారం ఆదేశించింది. ఈ గడువు మార్చి 31వ తేదీతో పూర్తయింది. కానీ ఈ గడువును పెంచుతూ పురపాలక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏప్రిల్ 30వ తేదీ వరకు ఎల్‌ఆర్‌ఎస్‌కు 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు ఈ ఎల్‌ఆర్‌ఎస్ పక్రియ ద్వారా ఇప్పటికే లే అవుట్లను క్రమబద్ధీకరణ చేసింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ. 1000 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు సమాచారం. అలాగే ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీ-ల పరిధిలో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు 15.27 లక్షలు వచ్చాయి. వాటిలో 15,894 దరఖాస్తులను ప్రభుత్వాధి కారులు తిరస్కరించారు. ఇక ప్రాసెస్ అయిన ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు 6. 87లక్షలు కాగా.. ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు రూ. 8.65 లక్షలు పెండింగ్‌లో ఉంది. వీటితో పాటు- ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు 2.6 లక్షలు కాగా.. వాటికి సంబంధించి ప్రోసీడింగ్ ఇచ్చిన ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు 58, 032 ఉన్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇక ఈ ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లింపు గడువును పెంచడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే.. ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ వివరాలను వెబ్‌సైట్ పోర్టల్‌లో పొందు పరిచింది. అయితే అందులోని ప్రభుత్వ ధరలకు.. బయట మార్కెట్ విలువకు పూర్తి వాస్తవ విరుద్ధంగా ఉంది. అలాగే ఎల్‌ఆర్‌ఎస్ కోసం ప్రభుత్వం ఫోన్ నెంబర్‌ను ప్రజలకు అందుబాటు-లోకి తీసుకు వచ్చింది. ఆ నెంబర్

సైతం సక్రమంగా పని చేయడం లేదంటూ ప్రజల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి.

అలాగే వెబ్ సైట్ పోర్టల్‌లోని అంశాలపై ప్రభుత్వం దృష్టికి ప్రజలు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అదీకాక ఎల్‌ఆర్‌ఎస్ గడవు సమీపిస్తున్నా.. ప్రభుత్వం ఎటు-వంటి చర్యలు తీసుకోలేదంటూ పలువురు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వెళ్లింది. అలాంటి వేళ.. ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు గడువును మరో నెల రోజులు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసింది.

# ఆడుదాం ఆంధ్రాలో ఎక్కడా అవినీతి లేదు

**అమరావతి:** ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తారన్న భయంతో కేసులు పెడుతున్నారని వైసిపి నేత మాజీ మంత్రి ఆర్కే రోజా విమర్శించారు. తప్పు చేసినట్లు ఆధారాలు ఉంటే కేసులు పెట్టండి. మీరు ఎన్ని కేసులు పెట్టినా మేము సిద్ధంగా ఉన్నాం అని సవాల్ చేశారు.. ఆడుదాం ఆంధ్రాలో అవినీతి జరగలేదు. నిబంధనల ప్రకారం ఆడుదాం ఆంధ్రా నిర్వహించాం.. శాప్ చైర్మన్ కు, స్పోర్ట్స్ మినిస్టర్ కు ఏమి సంబంధం లేదని స్పష్టం చేవారు. అసెంబ్లీలో, మండలిలో ఆడుదాం ఆంధ్రాలో ఏ అవినీతి జరగలేదని నివేదిక ఇచ్చారు. రోజాను, కొడాలి నాని, అంబటి రాంబాబు, పేర్ని నానినీ అరెస్టు చేసి సంబరాలు చేసుకోవాలని చూస్తున్నారు.. మేం భయపడబోం అని అన్నారు..ఈ మేరకు ఏపీ సీఎం

చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై రోజా.. ఘాటు వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, లోకేష్ కుటుంబాలను బంగారుమయం చేసుకుంటారేమో.. కానీ, పేద ప్రజలకు చేసేదేమీ లేదన్నారు.. చంద్రబాబు మీటింగులకు వచ్చిన జనం మధ్యలోనే వెళ్లిపోతున్నారు.. ఇక, పవన్ కల్యాణ్ ఎక్కడ నిద్రపోతున్నారో అర్థం కావటం లేదని ఎద్దేవా చేశారు. మొన్న వీళ్ల వెకిలి డ్యాన్సులకు పడిపడి నవ్వారు.. తిరుమలలో విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నా ఈ సనాతన యోధుడు ప్రశ్నించటం లేదు.. తిరుమలలో జరిగిన అన్యాయాలు ప్రశ్నించే బాధ్యత మీకు లేదా..? వక్ఫ్ బిల్లుపై వీరు చేస్తున్న వ్యవహారాన్ని రాష్ట్రంలో ఉన్న ముస్లింలు మొత్తం చూస్తున్నారు.. అసలు, బీజేపీకి భయపడి పవన్ కల్యాణ్ ఎక్కడా ఇఫ్తార్ లో కూడా పాల్గొనలేదన్నారు.. వైసీపీలో గట్టిగా మాట్లాడే వారిని టార్గెట్ చేస్తున్న కూటమి ప్రభుత్వం.. ప్రశ్నించే గొంతులను అక్రమ కేసులతో భయపెట్టాలని చేస్తున్నారు.. రాబోయే రోజుల్లో వాళ్ళ నేతలు కూడా చూస్తారని హెచ్చరించారు.. ఇంతవరకు ఆడుదాం ఆంధ్రపై కేసులు బుక్ అవ్వలేదు.. అసెంబ్లీలో ఇప్పటికే అన్నీ విషయాలు స్పష్టంగా చెప్పాం.. ఈ వ్యవహారంలో నాకు, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఏం సంబంధం లేదన్నారు. లోపల ఒక మాట, బయట ఒక మాట మాట్లాడుతున్నారు.. అంతా పారదర్శకంగా జరిగింది.. రోజాని అరెస్ట్ చేసి సంబరాలు చేసుకోవాలనే ఆశ ఉంది.. కొడాలి నాని, పేర్ని నాని, అంబటి రాంబాబును అరెస్ట్ చేయించాలనే ఆలోచన తప్ప మరొకటి లేదన్నారు. మాజీ మంత్రుల అరెస్టులు, వరుసగా నమోదవుతున్న కేసులపై స్పందించిన రోజా.. వైసీపీలో బలమైన నాయకత్వాన్ని తొక్కడానికి వాళ్ల నోట్లు నొక్కడానికి కేసులు పెడుతున్నారని రోజా మండిపడ్డారు.

# విశాఖలో ప్రేమోన్మాది దాడిలో తల్లి మృతి





విశాఖపట్టణం: మధురవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. స్వయంకృషి నగర్‌లో ఓ అమ్మాయి, ఆమె తల్లిపై ప్రేమోన్మాది దాడి చేశాడు. ఈ ఘటనలో తల్లి మృతి చెందగా.. కుమార్తెకు తీవ్రగాయాలయ్యాయి. ప్రేమను నిరాకరించిందనే కోపంతో మధురవాడ స్వయంకృషి నగర్‌లో బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో యువతితో పాటు, ఆమె తల్లిపై ఓ వ్యక్తి కత్తితో అతి కిరాతకంగా దాడి చేసి పరారయ్యాడు. ఈ ఘటనలో తల్లి లక్ష్మి మృతిచెందారు. యువతి దివ్యకు తీవ్ర

గాయాలయ్యాయి. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. దాడి చేసిన యువకుడు నవీన్‌గా తెలుస్తోంది. బాధితురాలు డిగ్రీ చదువుకొని ఇంటి దగ్గర ఖాళీగా ఉందని సమాచారం. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని లక్ష్మి మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రేమ పేరుతో యువతిని నవీన్ అనే వ్యక్తి కొంత కాలంగా వేధింపులకు గురిచేశాడు. అయితే ప్రేమను నిరాకరించడంతో ఆమెను హత్య చేయాలని నిర్ణయించాడు. వెంటనే యువతి ఇంటికి వెళ్లిన యువకుడు కత్తితో యువతితో పాటు ఆమె తల్లిపైనా దాడికి తెగబడ్డాడు. తీవ్రంగా గాయపడిన తల్లి లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా.. యువతి తీవ్రంగా గాయపడింది. ప్రస్తుతం యువతి.. గాయత్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. 48 గంటలు గడిస్తే గాని ఆమె పరిస్థితి ఎలా ఉంది అనేది చెప్పలేమని వైద్యులు చెప్పారు. అయితే ఈ ఘటనలో యువతి కూడా మరణించినట్లు వార్తలు రావడంతో దీనిపై ఏసీపీ అప్పలరాజు మాట్లాడుతూ.. యువతికి చికిత్స జరుగుతోందని చెప్పారు. అలాగే విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఘటనాస్థలికి వెళ్లగా.. అప్పటికే నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ, డీసీపీ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. తల్లీకూతుళ్లపై ప్రేమోన్మాది దాడితో స్వయంకృషి నగర్‌లో ఒక్కసారిగా అలజడి నెలకొంది. మరోవైపు మధురవాడ ప్రేమోన్మాది ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీతో ఫోన్‌లో మాట్లాడారు. బాధితురాలు దివ్య ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. దివ్యకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రేమోన్మాదిని త్వరగా గాలించి పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. దివ్య తల్లి లక్ష్మి మృతిపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దర్యాప్తులో భాగంగా బృందాలుగా ఏర్పడిన పోలీసులు నవీన్ కోసం గాలింపు చేపట్టారు. నిందితుడిని శ్రీకాకుళం సమీపంలో అదుపులోకి తీసుకొని విశాఖ తరలిస్తున్నట్టు సీపీ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. ప్రేమోన్మాది ఘాతుకంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018
ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

సంపాదకీయం

# కాంగ్రెస్ తీరుమార్చుకోవాలి !

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పయనం అగమ్యగోచరంగా ఉంది. ముఖ్యంగా ఎపిలో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అక్కడ ఎవరు వచ్చినా ఆ పార్టీ బతికి బట్టకట్టడం కష్టం. గత ఎన్నికలకు ముందు షర్మిల పగ్గాలు చేపట్టినా పెద్దగా లాభం లేకుండా పోయింది. చివరకు ఆమె కూడా గెలవలేదు. వైఎస్ వారసత్వాన్ని అందిపుచ్చుకోవడంలో జగన్ సఫలమైనా..పాలనలో విఫలం అయ్యారు. స్వార్థపూరిత రాజకీయాలు జగన్ పతనాన్ని శాసించాయి. ఇప్పుడు షర్మిల పోరాటం వల్ల జగన్‌కు నష్టం జరగిందే తప్ప కాంగ్రెస్‌కు లబ్ది చేకూరలేదు. తెలంగాణలో బిజెపికి దక్కాల్సిన అధికారం అనూహ్యంగా కాంగ్రెస్‌కు దక్కింది. రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక చేస్తున్న కార్యక్రమాలు కొంతమేరే ఫలితం ఇచ్చినా, సమర్థ నేతగా రుజువు చేసుకోలేక పోతున్నారు. బహునాయకత్వం, ప్రతిదానికీ హైకామండ్ ముందు మోకరిల్లాల్సి రావడం వంటి కారణాల వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో పలచనవుతోంది. మంత్రులతంతా ఎవరికివారు యమునా తీరే అన్నట్లుగా ఉంటున్నారు. తమ శాఖల పరిధిలోని కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయలేక పోతున్నారు. దేవాయదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకు ఈ రెండు శాఖల్లో ఏం జరుగుతుందో తెలియడం లేదు. అడవుల పెంపకం లేదు. కోతులు గ్రామాలను పట్టిపీడిస్తున్నా పట్టించుకోవడం లేదు. దేవాలయ భూముల చెరను విడిపించలేకపోతున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలకే పరిమితం అయ్యారు. ఎక్కడా రోడ్ల అభివృద్ది జరగడం లేదు. రాజధాని హైదరాబాద్ అంతర్గత రోడ్లు ఏడాది దాటినా అభివృద్దిక నోచలేదు. గ్రామాల్లో నిధులు విడుదల కాకపోవడంతో పనులు పడకేశాయి. ఇలా ఒక్కోమంత్రి తీరు ఒక్కోలా ఉంది. శాఖల్లో పనులు సక్రమంగా సాగడం లేదు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే ప్రజలను పట్టించుకోదు.. ప్రతిపక్షంలో ఉంటే విపక్షంగా గట్టి పాత్ర నిర్వహించదు. అధికారం కోసం వెంపర్లాడడం తప్ప అణగిమణిగి ఉండాలన్న ఆకాంక్ష కానరాదు. పార్టీని బలోపేతం చేయడం కోసం ఎవరూ పాటుపడరు. పాటుపడేందుకు ఎవరైనా ముందుకు వస్తే కాళ్లు లాగేస్తుంటారు. అధికారం వస్తే పదవుల కోసం పాకులాడుతారు. అధికారం లేకుంటే కీచులాటతో పార్టీని భ్రష్టు పట్టిస్తుంటారు. మొత్తంగా కాంగ్రెస్‌లో ఒకరిపై ఒకరికి విశ్వాసం ఉండదు. నాయకత్వాన్ని సహించే లక్షణం లేదు. నాయకుడు ఎవరైనా కాళ్ళల్లో కట్టెలు పెట్టడం అలవాటు. అలా పార్టీకిచేటు జరుగుతున్నా పట్టించుకోరు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్‌లో ఇదే ధోరణి కనిపిస్తోంది. బిఆర్ఎస్, బిజెపిలు చేస్తున్న విమర్శలను సమర్థంగా తిప్పికొట్టలేక పోతున్నారు. హైదరాబాద్ భూముల విషయంలో వీరి వాదన పేలవంగా ఉంది. నిజానికి భూమిని కోర్టులో పోరాడి దక్కించుకుంటే దానిని రక్షించాలి తప్ప అమ్మరాదు. సన్నబియ్య, పెన్షన్ల పేరుతో దుబారా చేసే బదులు దుబారాకు కళ్లెం వేయాలి.ప్రస్తుత కాంగ్రెస్ నేతలు ఎవరికి వారే అధికార కూటమిని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇది నిజంగా ఆత్మహత్య సదృశ్యమే. ఇలా జాతీయ స్థాయిలోనూ కనిపిస్తాయి. అధికారంలో ఉంటే కళ్లు నెత్తికెక్కుతాయి. పార్టీలో ఎవరైనా పెత్తనం చెలాయిస్తారని భావిస్తే అలాంటి వారిని అసలు చేరకుండా అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుంటారు. పార్టీపరంగా రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉంటారే తప్ప పరిష్కారనికి ముందుకు రారు. జాతీయస్థాయిలో అయినా.. రాష్ట్రస్థాయిలో అయినా ఇదే పరిస్థితి ఉంటుంది. తాజాగా తెలంగాణలో జరుగుతున్న పరిస్థితులు కూడా ఇందుకు భిన్నం కాదు. రేవంత సిఎంగా ముందుకు నడుస్తున్న వేళ..పటిష్ట నిర్ణయాలపై చర్చించడం లేదు. సమస్యలను చర్చించి పరిష్కరించే చర్యలు కానరావడం లేదు. ఉమ్మడిగా పినచేయడం లేదు. కేవలం రేవంత్ మాత్రమే అందరినీ కలుపుకుని పోయేలా

ఉంటున్నారు. పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా పెద్దగా పార్టీని గాడిలో పెట్టే ప్రయత్నాలు చేయడం లేదు. పార్టీ పరువు పోయినా, ఉన్న వారు బయటకు పోతున్నా.. ఉన్నవారు మాత్రం బింకాన్ని వదలకుండా తమకోసం పోరాడుతారు. తెలంగాణలోని పలువురు కాంగ్రెస్ నేతలకు కూడా ఈ జాడ్యం పట్టుకుంది. పార్టీలో వ్యతిరేకంగా పనిచేయడం పట్ల కాంగ్రెస్ అధిష్ఠానం సీరియ్‌సగా పరిగణించి..రేవంత్ రెడ్డికి పూర్తి అధికారం ఇచ్చి నడిపించడం లేదు. ఎందుకంటే రాజకీయాలు చేయడం అక్కడే మొదల వుతోంది. అధిష్టానం కర్నాటక, తెలంగాణలను పిండేస్తోందని ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్ భూముల అమ్మకం వెనకా ఒత్తిళ్లు ఉన్నాయని అంటున్నారు. కేంద్రంలో బీజేపీ బలహీన పడితే, ఆ పరిస్థితి ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే లాభిస్తుంది. కొన్ని రాష్ట్రాలలో మాత్రమే బీజేపీ, కాంగ్రెస్ ఎదురెదురు నిలిచి ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో బీజేపీ బలహీన పడితే కాంగ్రెస్ కొంత లబ్ది పొందవచ్చు. బీజేపీ ఎంత బలహీనపడినా, కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని సంతరించుకోవడం అనుమానమే. అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బీజేపీకి, కాంగ్రెస్÷–కు సవాలుగా ఉన్నాయి. తమ రాష్ట్రాలలో బీజేపీని, కాంగ్రెస్‌ను ఓడించిన ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. ఈ క్రమంలో అధికారంలో కొనసాగుతున్న తెలంగాణ కాంగ్రెస్ గత బిఆర్ఎస్ పాలనకు భిన్నంగా నడుచుకోవాలి. మాటలు, పదేపదే విమర్శలు కట్టిపెట్టి ప్రజల కోం అంతా కలసి పనిచేయాలి. హైదరాబాద్ భూముల వివాదాన్ని పక్కన పెట్టాలి. వాటిని అమ్మాలన్న ఆలోచనను పక్కకు పెట్టాలి. అందుకు ప్రత్యమ్నాయంగా ఉచిత పథకాలకు కోతలు పెట్టాలి. అప్పుడే పార్టీకి ఆదరణ పెరుగుతుంది. పార్టీని, ప్రభుత్వాన్ని ఇలాగే కొనసాగిస్తే కాంగ్రెస్ గత చరిత్ర పునరావృతం కాగలదు.

# నగరంలో భవన నిర్మాణ వ్యర్థాలు లేకుండా చర్యలు చేపట్టండి.





**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 02**

నగరంలో ఎక్కడా భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్త కుప్పలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్, డి.ఆర్.మహల్ రోడ్డు, హరేరామ హరే కృష్ణ మార్గం, న్యూ బాలాజి కాలనీలోని ట్రాన్స్ఫర్ స్టేషన్, అన్నా క్యాంటీన్ ను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు చోట్ల భవన నిర్మాణ వ్యర్థాలు ఉంటున్నాయని వాటిని వెంటనే శుభ్రం చేయించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. రాత్రి సమయాల్లో స్వీపింగ్, చెత్త కుప్పల తొలగింపు ప్రతి రోజూ చేయాలని అన్నారు. గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ వద్ద ఏర్పాటు చేసిన చెత్త నిర్వహణ పాయింట్ లాగే అపార్ట్మెంట్ ల వద్ద చేసేలా చూడాలని, ఇస్కాన్ వంటశాల వద్ద తడి చెత్త తో గ్యాస్ ఉత్పత్తి చేస్తున్న విధంగా హొటల్స్ వారు చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అన్నా క్యాంటీన్ ను శుభ్రంగా ఉంచుకోవాలని, సరైన వేళల్లో ఆహార పదార్థాలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు మహేష్, రమణ, మధుబాబు, ఏసిపి బాలాజి, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్ర

## క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



హైదరాబాద్: వారంరోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతూనే ఉన్నాయి. అక్కడక్కడా వాతావరణంలో మార్పులు కనిపిస్తున్నా ఇప్పటికే అనేక చోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరువగా ఉంటోంది. వాతావరణశాఖ హెచ్చరికలు మరింత భయపెడు తున్నాయి. ఏపీ, తెలంగాణలో సూర్యుడి విశ్వరూపంతో పలు ప్రాంతాలకు హెచ్చరికలు జారీ చేశారు. ఉష్ణోగ్రతలు మరింత పెరుగు తాయని ఐఎండీ అంచనా వేసింది. మరి ఏప్రిల్ మొదటి రోజునే ఇలా ఉంటే ముమ్ముందు పరిస్థితి ఎలాగుంటుందన్న ఆందోళన కలుగుతోంది. ఇదే ఇప్పుడు తీవ్ర భయాందోళనలు రేపుతోంది. ఎందుకంటే ఏప్రిల్, మే రెండు నెలలు తీవ్రంగా ఉండనున్నాయి. తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ డేంజర్ వార్నింగ్ ఇచ్చింది. రోజు రోజుకీ తెలుగు రాష్ట్రాల్లో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఉదయం ఏడు గంటలకే చెంప చెళ్లుమనిపిస్తూ 8 గంటలకల్లా చుక్కలు చూపిస్తున్నాడు. సెగలు కక్కుతోన్న సూరీడు, పది గంటలకు నడినెత్తిన మంట పెట్టినట్టు పొగలు సెగలు రేపుతున్నాడు. వారం రోజులుగా ఏపీ, తెలంగాణలో ఎక్కడచూసినా ఇదే పరిస్థితి. పలు ప్రాంతాల్లో ఉదయం 11గంటలకే రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నా యంటే సూర్యుడి విశ్వరూపం అర్థంచేసుకోవచ్చు. పైగా రాబోయే మూడు రోజుల్లో ఎండలు మరింత తీవ్రంగా ఉంటాయంటూ వాతావరణశాఖ హెచ్చరించింది. అప్రమత్తంగా ఉండాలంటూ అలర్ట్ జారీ చేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటికి రావడానికి జంకుతున్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలకు తోడు, వడగాల్పులు కూడా ఊహించని స్థాయిలో ఉంటుందని వాతావరణశాఖ

హెచ్చరిస్తోంది. ఏప్రిల్ సెకండ్ వీక్ తర్వాత నిప్పుల కుంపటేనని హెచ్చరిస్తోంది. రాత్రుళ్లు సైతం గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కూలర్లు, ఎసిల మోతలు వినిపిస్తున్నాయి. సాధారణం కంటే 2,3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే ఇక రానున్న రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. రాత్రిపూట కూడా ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. ఇరు రాష్ట్రాల్లో వడగాల్పులు ప్రభావం ఉంటుందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, సిరిసిల్ల, కరీంనగర్,

పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాల్లో క్రమంగా ఉష్ణోగ్రతల పెరుగుదల కనినిస్తోంది. తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణు లు సూచిస్తున్నారు.

మంచినీరు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని.. ఎక్కువగా కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటివి తాగాలని చెబుతున్నారు. డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని పేర్కొంటున్నారు.

# సమాజ అభివృద్ధిలో గురువులది ప్రధాన పాత్ర.. గిత్త





**-: ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం... ఎంఈఓ సుభాన్**

**-: విద్యార్థులు ఏ స్థాయికి ఎదిగిన గురువులను మరవరాదు..**

**-: సలీం భాషా దంపతులకు సన్మానం చేసిన ఎమ్మెల్యే**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి**



ఏప్రిల్ 2 -: సమాజ అభివృద్ధిలో గురువుల పాత్ర అతి ప్రాముఖ్యమైనదని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. బుధవారం పట్టణంలోని కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎస్. సలీం భాష పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎందరో విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పి తీర్చి దిద్దుతారని తెలిపారు. 42 సంవత్సరాలు సలీం భాష ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఎంతోమంది విద్యార్థిని ,విద్యార్థులకు చదువుతోపాటు ,క్రమశిక్షణ నేర్పి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చిన ఘనత ఉపాధ్యాయునికే దక్కిందన్నారు. అలాంటి ఉపాధ్యాయిని సేవలు మరువరానివని కొనియాడారు. సభా అధ్యక్షుడు నందికొట్కూరు మండల విద్యాశాఖ అధికారి సుభాన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అన్నది సహజమని తెలిపారు. విద్యార్థులు ఏ స్థాయికి ఎదిగిన గురువును మరవరాదన్నారు. సలీం భాష క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారన్నారు. అనంతరం సలీం భాష దంపతులకు ఎమ్మెల్యే, పాఠశాల ఉపాధ్యాయ బృందం చేత దుశ్యాలువ పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యురాలు సాలమ్మ, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనాథ్ పెరుమాళ్ళ, కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, బైరెడ్డి నగర్ ఇంచార్జ్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# జిల్లాలో ప్రమాదకర రసాయన ఉత్పత్తుల పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి .






**ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు స్పందించాలి : జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఏప్రిల్ 2**

జిల్లాలో ప్రమాదకర రసాయన ఉత్పత్తుల పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ సంబందిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని మీటింగ్ హాలు నందు ఫ్యాక్టరీలల్లో అకస్మికంగా జరిగేప్రమాదాల సంక్షోభ నివారణ చర్యలపై డెప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వి.రామకృష్ణారెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ సుధాకర్ రావు, జిల్లా ఫైర్ ఆఫీసర్ జె.రమణయ్య, శ్రీ కాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదకర రసాయన ఉత్పత్తుల పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఆకస్మికంగా ఫ్యాక్టరీలల్లో ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా వుండాలని, త్రాగునీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్ లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు స్పందించేలా వుండాలని తెలిపారు. కర్మాగారములలో ప్రమాదాలు జరగకుండా చూడవలసిన భాధ్యత సంబంధిత యాజమాన్యంపైనే ఉంటుందన్నారు. ఫ్యాక్టరీల్లో సంబంధిత అధికారుల సమక్షంలో మాక్ డ్రిల్ నిర్వహించాలని చెప్పారు. జిల్లా యొక్క ఆఫ్సైట్ అత్యవసర ప్రణాళికను నిపుణుల సహాయంతో సిద్ధం చేయమని సంబందిత అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు మరియు అత్యంత ప్రమాదకర కర్మాగారముల ప్రతినిధులు పాల్గొన్నారు.





# విలేకరులకు టోపీలు పంపిణీ ..

**-: పంపిణీ చేసిన వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ..**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఏప్రిల్ 2**

– :నందికొట్కూరు పట్టణంలోని రబ్బాని కాంప్లెక్స్ నందు అల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జర్నలిస్టులకు టోపీలు నందికొట్కూరు మునిసిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఎండనాక, వాననక న్యూస్ కవరేజ్ నిమిత్తం ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా జర్నలిస్ట్ లు వెళ్తుంటారని,ఈ వేసవికాలంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటం వలన జర్నలిస్టులు వడదెబ్బ తగలకుండా ఉండాలనే ఆలోచనతో అల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు టోపీలు పంపిణీ చేయడం చాలా శుభ పరిణామామని అన్నారు. అనంతరం ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు బి. ఆనంద్ కుమార్ మాట్లాడుతూ అల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరముల నుండి,వేసవి కాలంలో జర్నలిస్టులకు వడదెబ్బ తగులకుండా ఉండాలనే ఆలోచనతో జర్నలిస్టులకు టోపీలు పంపిణీ చేయడం జరుగుతుందని,అందులో భాగంగానే నందికొట్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ చేతుల మీదుగా పంపిణీ చేయడం సంతోషకరమని, సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు సుబ్రహ్మణ్యం జయరాజు,గోపి,నాగన్న, స్వాములు,శేషన్న, జంబులయ్య, స్వామన్న, రహంతుల్లా,సుబ్బన్న, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# 17వ వార్డులో ఎమ్మెల్యేడాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పర్యటన

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు**

**ఏప్రిల్ 2 బుధవారం పట్టణంలో**

**ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే**

**డ్రైనేజీ, వాటర్ ట్యాంకులు, సీసీ రోడ్లు వేయాలని అధికారులకు అదేశం**

**మే నెలలో తల్లికి వందనం శ్రీకారం**

**ఎమ్మిగనూరు ఉత్తేజిత ప్రతినిధి,ఏప్రిల్ 2**



పట్టణంలోని స్థానిక 17వ వార్డు దోబీ ఘాట్ ప్రాంతంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి పర్యటించారు. వార్డులో పర్యటించి ప్రజలు నెలకొంటున్న తాగునీటి సమస్యను తెలుసుకున్నారు. వెంటనే తాగునీటి ట్యాంకర్లు, ఆ తర్వాత వాటర్ సిస్టమ్ ట్యాంక్ లను ఏర్పాటు చేయాలి మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. అలాగే అదే వార్డులో ఉన్న ప్రభుత్వ పాఠశాను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాసేపు పాఠశాలో ఉన్న విద్యార్థులతో ముచ్చటించారు. సరైన సమయానికి భోజనం అందిస్తున్నారా.. లేదా అంటూ విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు మున్సిపల్ కొళాయి ఏర్పాటు చేయాలని అక్కడ ఉపాధ్యాయులు ఎమ్మెల్యే గారికి విన్నవించారు. వారం రోజుల్లో పాఠశాలకు తాగునీటి కొళాయిను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం కురువ ఫంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నూతన బ్రిడ్జి నిర్మాణాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. వెంటనే దీనికి రహదారి ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డును సుందరంగా తయారు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఒక రోడ్డు వేసిన దాఖలాలు లేవని, కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి వార్డును అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. కుటుంబ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నారని, ఒకపక్క సంక్షేమం మరోపక్క అభివృద్ధితో ముందుకు పోతున్నామని, మే నెలలో తల్లికి వందనం కార్యక్రమాన్ని శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. అలాగే ఇప్పటికే ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని తెలిపారు. వచ్చేనెల నుండి ఏటీఎం కార్డు సైజు మాదిరిగా రేషన్ కార్డును అందిస్తున్నామని తెలిపారు. అరులైన వారందరూ కూడా రేషన్ కార్డులు కొరకు దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ 17 వ వార్డు ఇంచార్జి జయన్న, 16వ వార్డు ఇంచార్జి దాదా సాహెబ్, నాయకులు కామార్తి మహేష్, జిలాని బాషా, కౌన్సిలర్ వహిద్, నాయకులు రంగస్వామి గౌడ్, అంజి, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, డిఈ నీరజ, ఏఈ శరత్ చంద్ర, శానిటరీ ఇన్స్ పెక్టర్ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, టీడీపీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## SC హాస్టళ్లు ఏర్పాటుకు MLA జయనాగేశ్వరెడ్డి కృషి అభినందనీయం.విద్యార్థి సంఘాలు. చాలా ఏళ్లుగా సమస్యలతో

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఏప్రిల్ 2 బుధవారం పట్టణంలో స్థానిక SC హాస్టళ్లు లేకపోవడం వలన చాలా మంది విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు అని అనేక సార్లు గత వైసిపి ప్రభుత్వ హయాంలో కూడా పోరాటాలు చేయడం జరిగింది. అప్పట్లో ఈ ఉద్యమంలో విద్యార్థి సంఘాల నాయకుల పై అక్రమ కేసులు బనాయించడం జరిగింది అన్నారు. ప్రస్తుత MLA జయనాగేశ్వరెడ్డి గారికి ఈ విషయం పలుమార్లు విన్నవించడంతో వెంటనే స్పందించి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మరియు ఉన్నత అధికారాలకు దృష్టికి MLA తీసుకెళ్లడం వలన దీనికి సంబంధించిన పక్కా భవనాలకు ఏర్పాటుకు నిధులు ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది అన్నారు అందుకు MLA గారికి అభినందలు తెలపడం జరిగింది అని విద్యార్థి సంఘాల నాయకులు రాజేష్,నాగరాజు,ఖాజా,సురేష్, ఆఫ్రిది, రఘునాథ్ ,కృష్ణ తెలిపారు అనంతరం ఎమ్మిగనూరు లో ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలినీ బీసీ హాస్టళ్లు ఏర్పాటు చేయాలని, కోసిగి ఎమ్మిగనూరు రహదారి పనులను ప్రారంభించాలినీ MLA జయనాగేశ్వర్ రెడ్డి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు దినకర్,అశోక్,విజయ్,వెంకటేష్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అలివితో చేపల వేట కొనసాగిస్తే క్రిమినల్ కేసులు.. తహాశీల్దార్



**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఏప్రిల్ 2**

: కృష్ణా నది వెనుక జలాలలో మత్స్య కారులు అలివి వలలతో చెప్పాలవేట కొనసాగిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని నందికొట్కూరు తహసీల్దార్ శ్రీనివాసులు హెచ్చరించారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మత్స్య శాఖ అధికారులు నంద్యాల జిల్లా జేడి రాఘవ రెడ్డి, ఏడీ శ్యామల లతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందికొట్కూరు, జూపాడు బంగ్లా, పగిడ్యాల, పాముల పాడు, కొత్తపల్లి మండలాల లో 4వేల మంది లైసెన్స్ కలిగిన మత్స్య కారులు ఉన్నారు. మత్స్య కారుల జీవనోపాది కోసం ప్రతి ఏడాది కృష్ణా నదిలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో దాదాపు 25 లక్షల చేప పిల్లలను ఉచిత వదలడం జరుగుతుందని తెలిపారు.కృష్ణా నది లో అలివి వలల వాడకం నిషేధమన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అలివి వలలతో చేపల వేట కొనసాగిస్తే క్రిమనల్ కేసులు నమోదు చేస్తామన్నారు.అలివి వలల వాడకంతో మత్స్య సంపద తగ్గుతుందన్నారు. దీనివలన మత్స్య కారులు జీవనోపాధిని కోల్పోతున్నారని అన్నారు. మత్స్య సంపదను పెంపొందించడమే లక్ష్యంగా కృష్ణా నది పరివారక ప్రాంత దాదాపు 20 గ్రామాల మత్స్య కారులకు అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో దాడులు నిర్వహిస్తామని తెలిపారు.సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, మత్స్య శాఖ ఆత్మకూరు ఎఫ్ డివో భరత్, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యప్రభ వాహనంపై శ్రీ కోదండరాముడి కటాక్షం

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 02**



. తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు బుధవారం ఉదయం 8 గంటలకు స్వామివారు సూర్యప్రభ వాహనంపై దేదీప్యమానంగా ప్రకాశించారు.ఆలయ నాలుగు మాడ వీధుల్లో వాహనసేవ వైభవంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. సూర్యుడు తేజోనిధి. సకలరోగ నివారకుడు. ప్రకృతికి చైతన్యప్రదాత. వర్షాలు, వాటివల్ల పెరిగే సస్యాలు, చంద్రుడు, అతని వల్ల పెరిగే ఔషధాలు మొదలైనవన్నీ సూర్యతేజం వల్లనే వెలుగొందుతున్నాయి.అనంతరం ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు శ్రీ సీత లక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో శ్రీ రవి, సూపరింటెండెంట్ శ్రీ మునిశంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**ఏప్రిల్ 3న రథోత్సవం**

శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో 8వ రోజైన గురువారం రథోత్సవం వైభవంగా జరుగనుంది. ఉదయం 5.15 గంటలకు మీన లగ్నంలో స్వామివారు రథారోహణం చేస్తారు. ఉదయం 9.15 గంటలకు రథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు అశ్వవాహనంపై స్వామివారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు.



## నేషనల్ మజ్దూర్ యునిటి అసోషియేషన్ రాష్ట కమిటీ పిలుపు మేరకు ఎర్ర బాడ్జీలతో కార్యక్రమం భారీ ఎత్తున నిరసన



**కర్నూలు జిల్లా ప్రతినిధి ఎమ్మిగనూరు**

ఏప్రిల్ 2 బుధవారం పటంలో ఆర్టిసి డిపోలో జరిగింది. ఈ సందర్భంగా డిపో నేషనల్ మద్దూర్ యూనియన్ కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ 1/2019 సర్కులర్ ను ఇంప్లిమెంట్ చెయ్యాలినీ,ఉద్యోగుల ఆర్థిక సమస్యలు పరిష్కరించాలిఅని, గ్యారేజ్ నందు నెలకొన్న అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలిఅని,మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలిఅని, ఉద్యోగుల కు రావలసిన ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలిఅని,ఇంకా అనేక పలు అంశాలపై రెండు రోజుల నిరసన కార్యక్రమం సందర్భంగా మొదటి రోజు ఎమ్మిగనూరు డిపో నందు ఎర్ర బ్యాడ్జెస్ పెట్టుకొని మొదటి డ్యూటీ నుండే నిరసన తెలుపుతున్న ఉద్యోగులును ఈ కార్యక్రమము రేపు కూడా ఉంటుందని ఇదేవిధంగా అందరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యు. ఎం. శేఖర్, టి. సి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# నైట్ అవుట్ అలవెన్స్ రూ.400 ఇవ్వాలి.. వై డి ఆర్

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఏప్రిల్ 2**



-: రాష్ట్రవ్యాప్తంగా వివిధ డిపోల్లో పనిచేస్తున్న ఆర్టీసీ కార్మికులకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని డిపో కార్యదర్శి వై .డి .అర్ స్వామి, రీజినల్ వైస్ ప్రెసిడెంట్ పబ్బతి సుధాకర్ డిమాండ్ చేశారు. బుధవారం నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక నందికొట్కూరు ఆర్టీసీ డిపో లో ఆర్టీసీ కార్మికులు ఎర్ర బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1/2019 యధావిధిగా అమలు చేయాలని, నైట్ అవుట్ అలవెన్స్ రూ.150 నుంచి కిలోమీటర్లు బట్టి 300 నుండి 400 వరకు పాత పద్ధతిలో ఇవ్వాలన్నారు. గ్యారేజీ కార్మికులకు పనిష్మెంట్లు తగ్గించాలన్నారు. డిపోలో సస్పెన్షన్ లు ఎత్తివేయాలి అన్నారు . సివిల్ అసిస్టెంట్ సర్జన్ గవర్నమెంట్ వారు ఇచ్చిన సిక్కులకు జీతాలు ఇవ్వాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రభుదాస్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

# మీడియా ముందుకు వ్యోమగాములు

## ఇప్పుడు బాగానే ఉంది : సునీతా విలియమ్స్



భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్‌లు దాదాపు 9 నెలల అనంతరం మార్చి 19న వారు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ క్యాప్సుల్‌లో భూమిపై అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. వీరితో పాటు మరో ఇద్దరు వ్యోమగాములు సైతం వాహకనౌకలో వచ్చారు. దీంతో వీరందరినీ నాసా సిబ్బంది. హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలించారు. 12 రోజుల అనంతరం తొలిసారి వారు బాహ్య ప్రపంచం ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా నాసా నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సునీతా, బుచ్ విల్మోర్, నిక్ హేగ్ మాట్లాడారు. తనకు ఇప్పుడు బాగానే ఉందని సునీతా పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. అవకాశం వస్తే మళ్లీ స్టార్ లైనర్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్తామని, అది చాలా సామర్థ్యం గల వాహకనౌక అని సునీతా అన్నారు. అయితే అందులో కొన్ని సాంకేతిక సమస్యలు ఉన్నాయని వాటిని సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మరో వ్యోమగామి విల్మోర్ మాట్లాడుతూ.. బోయింగ్, నాసా కట్టుబడి ఉన్నందున స్టార్‌లైనర్‌లో ఏర్పడ్డ సమస్యలను పరిష్కస్తామని పేర్కొన్నారు.

తమ మిషన్ విజయవంతం కావడానికి సహాయం చేసిన నాసా బృందాలకు సునీతా ధన్యవాదాలు తెలిపారు. గతంలో తీసుకున్న శిక్షణ మమ్మల్ని ఐఎస్ఎస్‌కు తీసుకువెళ్లేలా సిద్ధం చేసిందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న మిషన్ కంట్రోల్ బృందాలు తాము తిరిగి భూమిపైకి రావడంలో, పునరావాసం, కొత్త సవాళ్లకు సిద్ధకావడానికి ఎంతో సహాయం చేశాయన్నారు. తాను భూమిపైకి వచ్చాక ఇప్పటికే మూడు మైళ్లు పరుగెత్తానని తెలిపారు. తాను మళ్లీ సాధరణంగా స్థితికి రావడానికి సహాయం చేసిన శిక్షకులకు సునీతా ధన్యవాదాలు తెలిపారు. ఐఎస్ఎస్‌లో ఉన్న సమయంలో తమ టాస్క్‌ల్లో భాగంగా ఎన్నో సైన్స్ ప్రయోగాలు చేపట్టామని, శిక్షణ పొందామని పేర్కొన్నారు.

ఇక ఐఎస్ఎస్‌లో ఉన్నప్పుడు తన ఆరోగ్యం గురించి చాలా మంది ఆందోళనకు గురైన విషయం తనకు తెలునన్నారు. అయితే తాము ఒక పెద్ద టీమ్ ప్రయత్నంలో భాగమై ఉన్నట్లు తెలిపారు. అంతరిక్షం నుంచి భూమిపైకి వచ్చాక శరీరంలో కొన్ని మార్పులు ఉంటాయని, అందుకు తగ్గట్లు కొన్ని సర్దుబాట్లు అవసరమన్నారు. అయితే తాము కోలుకోవడంలో సహాయ బృందాలు ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. తాము భూమిపై దిగిన దగ్గర నుంచి బలాన్ని తిరిగి పొందడానికి సహాయ బృందాలు ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు.

విల్మోర్ మాట్లాడుతూ.. మానవ అంతరిక్ష యానం దేశాలను ఒక్కతాటిపైకి తెస్తుందని అన్నారు. ఇక స్టార్‌లైనర్‌లో ఏర్పడిన సాంకేతిక సమస్యలు, హీలియం లీకేజీల పరిష్కారానికి ఎంతో కృషి చేస్తున్న నాసా, బోయింగ్ టీమ్స్ నిబద్ధతను ఆయన కొనియాడారు. తమకు నాసాపై ఎంతో నమ్మకముందన్నారు. తాము సురక్షితంగా భూమిపైకి చేరడంలో నాసా నిబద్ధతకు సంబంధించి ఇదొక మైలురాయిగా వారు అభివర్ణించారు.

గతేడాది జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు వెళ్లారు. ప్రణాళిక ప్రకారం వీరు 8 రోజులకే భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వారు అక్కడే చిక్కుకుపోయారు. ఇక వ్యోమగాములు లేకుండానే స్టార్‌లైనర్ కొన్నిరోజులకు భూమిపైకి తిరిగొచ్చింది. నాటినుంచి సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌లోనే ఉండిపోయారు. అనేక ప్రయత్నాల అనంతరం స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్‌లో వారు ఐఎస్ఎస్ నుంచి సురక్షితంగా భూమిపైకి చేరుకున్నారు.

## కశ్మీర్‌కు తొలి వందేభారత్ రైలు

**19న ప్రారంభించనున్న మోదీ**

**38 సొరంగాలు.. 927 వంతెనలు దాటుతూ ప్రయాణం**



జమ్మూ: కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వందేభారత్ రైలు సేవలు కశ్మీర్‌లోయలో తొలిసారి అందుబాటులోకి రానున్నాయి. ఈనెల 19న ఈ రైలు కట్రా నుంచి కశ్మీర్‌కు పరుగులు తీయనుంది. ఉధంపుర్-శ్రీనగర్-బారాముల్లా మధ్య 272 కి.మీ. మేర ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన రైల్వే అనుసంధాన ప్రాజెక్టు పూర్తయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ రైలును ప్రారంభించనున్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెనను ఆయన సందర్శించి, ప్రారంభిస్తారని కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ సోమవారం వెల్లడించారు. జమ్మూ రైల్వేస్టేషన్ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నందున జమ్మూ-కట్రా-శ్రీనగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ తొలుత కట్రా నుంచి ప్రారంభం కానుంది. కశ్మీర్‌ను రైళ్లతో అనుసంధానించే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు 1997లోనే ప్రారంభమయింది. ఈ ప్రాజెక్టులో 38 సొరంగాలు ఉన్నాయి. వీటి మొత్తం పొడవు 119 కి.మీ. కాగా 12.75 కి.మీ. ఉండే టీ-49.. దేశంలోనే అత్యంత పొడవైన రవాణా సొరంగం. ఈ ప్రాజెక్టులో 927 వంతెనలు ఉన్నాయి. వీటిలో చినాబ్ నదిపై నిర్మించిన వంతెన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైంది. ఈ మార్గంలో వంతెనలన్నింటి పొడవు కలిపి 13 కి.మీ.

## విద్యావ్యవస్థను వ్యాపారంగా మార్చేసిన భాజపా

**కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ విమర్శ**



దిల్లీ: దేశ విద్యావిధానంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తూర్పారబట్టారు. సెంట్రలైజేషన్, కమర్షియలైజేషన్, కమ్యూనలైజేషన్ అనే మూడు 'సీ'లు దేశ విద్యా విధానాన్ని శాసిస్తున్నాయని ఓ పత్రికకు రాసిన వ్యాసంలో ఆవేదన వ్యక్తం చేశారు. 'భాజపా గత పదేళ్ల పాలనను పరిశీలిస్తే విద్యను వ్యాపారం చేయడం, ఈ రంగంలో ప్రైవేటు పెట్టుబడులను పెంచడం, పాఠ్యపుస్తకాలు, కరిక్యులమ్, విద్యాసంస్థల్లో మతాన్ని జొప్పించడమే లక్ష్యాలుగా వ్యవహరించింది. ఎటువంటి అడ్డూ అదుపూ లేని కేంద్రీకరణనే వారు కోరుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర విద్యాశాఖ మంత్రులు ఉండే సెంట్రల్ ఎడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ (సీఏబీఈ) 2019 నుంచి సమావేశం కాలేదు. జాతీయ విద్యా విధానం 2020 అమలుపై రాష్ట్ర ప్రభుత్వాలతో కనీసం ఒక్కసారైనా చర్చలు జరపలేదు. విద్య కేంద్రరాష్ట్రాల ఉమ్మడి అంశమైనా కేంద్ర ప్రభుత్వానికి లెక్కలేదు" అని విమర్శలు గుప్పించారు. "విద్యావ్యవస్థ ద్వారా విద్వేషాన్ని పెంచడమనే ఆరెస్సెస్, భాజపాల సుదీర్ఘ కాంక్షను ఇప్పుడు నెరవేర్చుకుంటున్నారు. మహాత్మా గాంధీ హత్యోదంతాన్ని, మొగలుల పాలనా విషయాలను పుస్తకాల నుంచి తొలగించారు. తగిన నైపుణ్యాలు లేకపోయినా ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీల్లో వారి సిద్ధాంతాలకు అనుగుణంగా ఉన్నవారికే కీలక బాధ్యతలు అప్పగిస్తున్నారు' అని ఆక్షేపించారు. విద్యావ్యవస్థపై సాగుతున్న ఈ మారణహోమం వెంటనే ఆగిపోవాలని సోనియా ఆకాంక్షించారు.

## హారతి ఇస్తుండగా మంటలు.. గాయపడిన గిరిజా వ్యాస్



జైపుర్: కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, కేంద్ర మాజీ మంత్రి గిరిజా వ్యాస్(79) అగ్నిప్రమాదంలో గాయపడ్డారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పుర్‌లో తన నివాసంలో సోమవారం పూజ చేస్తున్న సమయంలో హారతి ఇస్తుండగా.. ప్రమాదవశాత్తు మంటలు అంటుకోవడంతో గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు ఆమెను ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు.. మెరుగైన వైద్యం కోసం ఆమెను అహ్మదాబాద్‌కు తరలించాలని సూచించారు. ఇంట్లో ఆమె హారతి ఇస్తుండగా దీపం నుంచి మంటలు ఆమె దుపట్టాకు అంటుకోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు గిరిజా వ్యాస్ సోదరుడు గోపాల్ శర్మ తెలిపారు. గిరిజా వ్యాస్ గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో మంత్రిగా సేవలందించారు. జాతీయ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్‌గానూ పనిచేశారు.

## దాడిచేస్తే అమెరికాను తీవ్రంగా దెబ్బతీస్తాం

**ఇరాన్ సుప్రీంనేత ఖమేనీ హెచ్చరిక .. క్షిపణుల్ని సిద్ధంచేస్తున్న టెహ్రాన్**



దుబాయ్: ఇరాన్, అమెరికా మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. టెహ్రాన్ తన అణుకార్యక్రమంపై ఓ ఒప్పందం కుదుర్చుకోవాలని.. అందుకు చర్చలు జరపాలని ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల లేఖ రాసిన సంగతి తెలిసిందే. అయితే నేరుగా అగ్రరాజ్యంతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా లేమని ఇరాన్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇరు దేశాల నేతల మధ్య మాటలు తూటాలు పేలుతున్నాయి. ఓ ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. అణు కార్యక్రమంపై చర్చలకు ఇరాన్ అంగీకరించకపోతే ఆ దేశంపై బాంబుల వర్షం కురిపిస్తామని హెచ్చరించారు. దీనిపై ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ సోమవారం స్పందించారు. తమ దేశంపై దాడికి అమెరికా ప్రయత్నిస్తే ఎదురుదాడి తప్పదని స్పష్టం చేశారు. అగ్రరాజ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తామని హెచ్చరించారు. "మాపై ఇజ్రాయెల్, అమెరికాలకు ద్వేషం ఎప్పుడూ ఉంది. మాపై దాడి చేస్తామని బెదిరిస్తారు. అయితే వారు చేస్తారని అనుకోవడం లేదు. ఒక వేళ అలాంటి దుస్సాహసానికి ఒడిగడితే.. మావైపు నుంచి తీవ్రస్థాయిలో స్పందన ఉంటుంది. వారిని తీవ్రంగా దెబ్బతీస్తాం. అలా కాకుండా గతంలోలా మా దేశం లోపల చిచ్చు రేపాలని ప్రయత్నిస్తే.. ఆ విషయాన్ని ఇరాన్ ప్రజలే చూసుకుంటారు" అని ఖమేనీ తెలిపారు. మరోవైపు ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో భూగర్భ ప్రయోగ కేంద్రాల వద్ద పెద్ద సంఖ్యలో క్షిపణులను లాంచ్‌ప్యాడ్‌లపై ఇరాన్ సిద్ధంగా పెట్టినట్లు టెహ్రాన్ టైమ్స్ కథనం వెల్లడించింది. వైమానిక దాడుల కోసం వీటిని ప్రయోగించే అవకాశాలున్నట్లు తెలిపింది.

## ప్రార్థనల్లోనే 700 మంది కడతేరిపోయారు

**మయన్మార్‌లో వెలుగులోకి మరిన్ని ఘటనలు**

**భూకంప మృతులు 2,000 పైనే!**



మాండలే, బ్యాంకాక్: మయన్మార్‌లో ఇటీవల పెను భూకంపం సంభవించిన సమయంలో వివిధ మసీదుల్లో ప్రార్థనల్లో ఉన్నవారిలో దాదాపు 700 మంది ప్రాణాలు కోల్పోయారని బయట పడింది. 'మయన్మార్ ముస్లిం సంస్థ' దీనిని ప్రకటించింది. భూకంప విలయానికి ఇంతవరకు 2,000 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని, మరో 3,900 మంది గాయపడ్డారని అధికార వర్గాలు తెలిపాయి. దాదాపు 60 మసీదులు కూలిపోవడమో, దెబ్బతినడమో జరిగిందని, వీటిలో చాలావరకు పురాతనమైనవని ముస్లిం సంఘాల ప్రతినిధి తున్ క్యీ తెలిపారు. కుప్పకూలిన ఓ మఠంలో 200 మంది బౌద్ధ సన్యాసులు నలిగిపోవడం, పూర్వపాఠశాల తరగతి గదిలో 50 మంది చిన్నారులు విగతజీవులు కావడం వంటివి వెలుగుచూశాయి.

**పరీక్ష రాస్తున్నవారి ఆచూకీ గల్లంతు**

మాండలేలో మతపరమైన పరీక్షను రాస్తున్న 270 మందిలో 50 మంది ప్రాణాలు కోల్పోగా 70 మంది సురక్షితంగా బయటపడ్డారు. మిగిలినవారి ఆచూకీ గల్లంతయింది. మొత్తంమీద దాదాపు 3,400 మంది గాయపడ్డారని, ఇంకో 300 మంది ఆచూకీ గల్లంతైందని మయన్మార్ ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు. ప్రభుత్వ అంచనాల కంటే ప్రాణనష్టం అనేక రెట్లు ఎక్కువే ఉంటుందని క్షేత్రస్థాయి పరిస్థితులు చెబుతున్నాయి.

**ఏడు మృతదేహాలను వెలికితీసిన ఎన్డీఆర్ఎఫ్**

దిల్లీ: సహాయక చర్యల నిమిత్తం మయన్మార్‌లోని మాండలే ప్రాంతానికి భారత్ తరఫున వెళ్లిన 'జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం' (ఎన్డీఆర్ఎఫ్) బలగాలు 13 భవనాల్లో గాలింపు చేపట్టి.. ఏడు మృతదేహాలను వెలికితీశాయి. ప్లాస్మా కట్టర్లు, జాగిలాల సాయంతో ఈ బలగాలు విస్తృతంగా గాలిస్తున్నాయి.

## ఇద్దరికి చెరో మిలియన్ డాలర్లు

**విస్కాన్సిన్ సుప్రీంకోర్టు ఓటర్లకు ఇచ్చిన మస్క్**

**ఎన్నికల్లో గెలుపు కోసం తీవ్ర ప్రయత్నం**



గ్రీన్ బే: విస్కాన్సిన్ సుప్రీంకోర్టు ఎన్నికల ఓటర్లిద్దరికి చెరో మిలియన్ డాలర్లను ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ అందజేశారు. వారిని తమ రాజకీయ గ్రూపునకు అధికార ప్రతినిధులుగా ప్రకటించారు. డొనాల్డ్ ట్రంప్ ఎజెండాను అమలు చేయడానికి, భవిష్యత్తు తరాల బాగుకు ఈ ఎన్నికల్లో విజయం సాధించడం కీలకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కేవలం ఈ ఎన్నికల కోసం మస్క్.. 20 మిలియన్ డాలర్లను ఖర్చు చేస్తున్నారు. ఇలా డబ్బులు ఇవ్వడాన్ని అడ్డుకోవాలని డెమోక్రాట్లు వినిపించిన వాదనలను కోర్టులు తోసిపుచ్చాయి. ప్రస్తుతం సుప్రీం కోర్టులో 4-3తో లిబరల్ జడ్జీల ఆధిపత్యం కొనసాగుతోంది. విస్కాన్సిన్‌లోని జిల్లాల పునర్వ్యవస్థీకరణను హైకోర్టు చేపడుతోంది. దీనివల్ల డెమోక్రాట్లకు రెండు కాంగ్రెస్ సీట్లు అదనంగా గెలుచుకోవడానికి అవకాశముంటుంది. ఇప్పటికే అమెరికా చట్టసభల్లో ట్రంప్ ప్రభుత్వానికి అత్తెసరు మెజారిటీ ఉంది.

అదే జరిగితే బిల్లులను ఆమోదింపజేసుకోవడం రిపబ్లికన్లకు కష్టమవుతుంది. 'విస్కాన్సిన్ సుప్రీంకోర్టు జిల్లాల పునర్వ్యవస్థీకరణను ఆమోదిస్తే రెండు సీట్లు కోల్పోయి రిపబ్లికన్లకు ఇబ్బంది కలుగుతుంది. అప్పుడు చట్టసభల్లో డెమోక్రాట్లు ముఖ్యమైన సంస్కరణలను అడ్డుకుంటారు' అని మస్క్ పేర్కొన్నారు.

## వక్ఫ్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధం



దిల్లీ: కొన్ని రాజకీయ పార్టీలు, సంస్థలు వక్ఫ్ బిల్లులోని కొన్ని నిబంధనలకు వ్యతిరేకంగా సమాజంలో అశాంతిని సృష్టించేందుకు, ప్రజలను తప్పుదారి పట్టించేందుకు యత్నిస్తున్నాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. అయితే, సవరించిన వక్ఫ్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సర్వసన్నద్ధంగా ఉందని వెల్లడించారు. పార్లమెంటు సమావేశమయ్యాక వివిధ పక్షాలతో సంప్రదించి బిల్లును ప్రవేశపెట్టే రోజును, సమయాన్ని ఖరారు చేస్తామన్నారు. ఈ బిల్లు చట్టంగా మారితే ముస్లింల మసీదులు, సమాధుల స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందనే దుష్ప్రచారం జరుగుతోందని మీడియా సమావేశంలో మంత్రి పేర్కొన్నారు. బ్రిటిష్ పాలకుల హయాంలో తీసుకువచ్చిన వక్ఫ్ చట్టాన్ని క్రమబద్ధీకరించడం కోసమే బిల్లును తెస్తున్నామని వివరించారు. పౌరసత్వ సవరణ చట్టంపైనా ఇలాంటి ఆరోపణలే చేశారని మంత్రి కిరణ్ రిజిజు గుర్తు చేశారు. ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత ఒక్క ముస్లిం పౌరసత్వమైనా రద్దు అయ్యిందా అని మంత్రి ప్రశ్నించారు. ముస్లింల ప్రయోజనం కోసమే బిల్లును తెస్తున్నామని వెల్లడించారు. వారాంతపు, రంజాన్ పండగ సెలవు అనంతరం మంగళవారం పార్లమెంటు ఉభయ సభలు భేటీ కానున్నాయి. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ 4వ తేదీతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో వక్ఫ్ బిల్లును తొలుత లోక్‌సభలో బుధవారం ప్రవేశపెట్టే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి.

## నోబెల్‌శాంతి పురస్కారానికి ఇమ్రాన్‌ఖాన్ పేరు



ఇస్లామాబాద్: మానవహక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణకు పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్(72) చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఆయన పేరును నోబెల్ శాంతి పురస్కారానికి నామినేట్ చేసినట్లు న్యాయవాదుల సంస్థ ఒకటి వెల్లడించింది. నార్వే రాజకీయపార్టీ పార్టియేట్ సెంట్రమ్‌కు అనుబంధంగా గతేడాది డిసెంబరులో న్యాయవాదుల సంస్థ పాకిస్థాన్ వరల్డ్ అలయన్స్ (పీడబ్ల్యూఏ) పేరిట ఏర్పాటైంది. "పాకిస్థాన్‌లో మానవహక్కులు, ప్రజాస్వామ్యం కోసం ఇమ్రాన్ ఖాన్ చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఆయన పేరును నోబెల్ శాంతి పురస్కారానికి తమ పార్టీ తరఫున నామినేట్ చేస్తున్నాం" అని పార్టియేట్ సెంట్రమ్ 'ఎక్స్'లో వెల్లడించింది.

# ఏప్రిల్ 2 నుంచి ట్రంప్ ప్రతీకార సుంకాలు

## స్టాక్ మార్కెట్ ఒడిదుడుకులపై భారత్‌లో భయాలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించబోయే ప్రతీకార సుంకాల డెడ్‌లైన్ దగ్గరపడింది. లిబరేషన్ డేగా జనాల నోళ్లల్లో నానుతున్న ఏప్రిల్ 2 డెడ్‌లైన్‌పై సర్వత్రా ఉత్కంఠ రేగుతోంది. అమెరికా ప్రయోజనాలే లక్ష్యమని ట్రంప్ మొదటి నుంచీ చెబుతున్నారు. తమ దేశ ఉత్పత్తులపై భారీగా సుంకాల విధిస్తున్న దేశాలపై ప్రతీకార టారిఫ్‌లు వడ్డిస్తామని గతంలో హెచ్చరించారు. ఈ నేపథ్యంలో చర్చలకు వీలుగా ఏప్రిల్ 2 వరకూ సుంకాల విధింపును వాయిదా వేశారు. దీంతో, తదుపరి ఏం జరగబోతోందా? అన్న ఉత్కంఠ పతాకస్థాయికి చేరుకుంది. భారీ సుంకాలకు ట్రంప్ సిద్ధమైతే మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతాయని భారత మార్కెట్ వర్గాలు హెచ్చరిస్తున్నాయి.

ఇప్పటికే భారతీయ మార్కెట్లు కరెక్షన్లు చవిచూశాయి. దేశ ఆర్థిక రంగంలో మందకొడితనం, కార్పొరేట్ ఆదాయాల్లో కోత, ఎఫ్‌పీఐలు తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవడంతో మార్కెట్లు పతనమయ్యాయి. ఇక ట్రంప్ సుంకాల వడ్డింపు భారీగా ఉంటే మార్కెట్‌లో మళ్లీ అమ్మకాల జోరు పెరిగే అవకాశం మెండుగా ఉంది.

ప్రతీకార సుంకాల భయాల ప్రభావంతో అమెరికా మార్కెట్ సూచీలు ఇప్పటికే తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. డో జోన్స్ 715.8 పాయింట్స్ పడిపోగా, ఎస్ అండ్ పీ ఇండెక్స్ 112.37 పాయింట్ల మే దిగజారింది. ట్రంప్ సుంకాల ప్రభావం ఒక్కొక్కరిపై ఒక్కోలా ఉంటుందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అమెరికా ఉత్పత్తులపై అధిక సుంకాలు విధిస్తున్న భారత్, థాయిల్యాండ్, బ్రెజీల్



దేశాలపై ప్రస్తుతం అందరి దృష్టి నెలకొంది. అయితే, టారిఫ్‌లే కాకుండా ఇతర అనేక అంశాల ఆధారంగా అమెరికా ప్రతీకార సుంకాలు విధిస్తుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

వివిధ దేశాలతో అమెరికా వాణిజ్యం, వాణిజ్య లోటు, వాట్ రేట్లు, డిజిటల్ పన్నులు, తదితర అంశాలను పరిశీలిస్తున్న అమెరికా వాణిజ్య శాఖ, ఇతర అధికారులు తమ నివేదికను ఏప్రిల్ 1న విడుదల చేయనున్నారు. వీటితో పాటు భౌగోళిక రాజకీయ అంశాలు కూడా ట్రంప్ ప్రతీకార సుంకాల విధానాన్ని ప్రభావితం చేస్తాయని చెబుతున్నారు. భారత్‌పై భారీ స్థాయిలో ప్రతీకార సుంకాలు పడని పక్షంలో స్టాక్ మార్కెట్లో ఎఫ్‌పీఐ నిధుల వెల్లువ యథావిధిగా కొనసాగుతుందని కూడా కొందరు నిపుణులు అంచనా వేస్తున్నారు. విదేశీ కార్లపై 25 శాతం సుంకం కూడా ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి రానుంది. అయితే, కొన్ని భారతీయ సంస్థలకు అమెరికాలోనూ కార్ల తయారీ ప్లాంట్స్ ఉన్నాయి. ఈ కంపెనీలపై సుంకాల ప్రభావం అంతగా ఉండకపోవచ్చని అంటున్నారు. స్టాక్ మార్కెట్ ఇప్పటికే పలుమార్లు కరెక్షన్‌కు లోనైందని, మరింత కరెక్షన్‌కు అవకాశం తక్కువన్న కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి.



## కాస్త సానుకూలతలు.. కొంత నష్టాలు

**మార్కెట్ దిశపై ఎటూతేల్చని విశ్లేషకులు**

**బ్యాంక్, సిమెంటు షేర్లు రాణించొచ్చు**

**టారిఫ్ నేపథ్యంలో వాహన షేర్లపై ఒత్తిడి**

**స్టాక్ మార్కెట్ ఈ వారం**

నేడు మార్కెట్లు పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు. అయితే ప్రతీకార టారిఫ్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తుది నిర్ణయాన్ని ప్రకటించనున్నందున కొంత మేర ఊగిసలాటలకూ అవకాశం ఉందని పడ్డపుడల్లా కొనుగోలు చేసే వ్యూహాన్ని మదుపర్లు అనుసరించొచ్చని కొంత మంది సాంకేతిక నిపుణులు చెబుతున్నారు. ఈ వారం మార్కెట్‌లో ఊగిసలాటలు కనిపించొచ్చని కొందరుబీ లాభమైనా, నష్టమైనా భారీగా ఏమీ ఉండకపోవచ్చని మరికొందరు విశ్లేషకులు అంటున్నారు. మొత్తం మీద నిఫ్టీ-50కి సానుకూలతలు కనిపిస్తున్నా.. కొంత నష్టాలు కనిపించొచ్చని అపుడు మద్దతు లభించి సూచీ పెరగడానికి వీలుంటుందని ఓ బ్రోకరేజీ అంచనా వేస్తోంది. నిఫ్టీ-50కి ఈ వారం 23,350 వద్ద మద్దతుబీ 23,800 వద్ద నిరోధం కనిపిస్తున్నాయని తెలిపింది. వాహన కంపెనీల రిటైల్ విక్రయాలు, తయారీ, సేవల గణాంకాలు ఈ వారం వెలువడనున్నాయి.




## ఫేక్ న్యూస్‌లో మస్క్ టాప్

**యజమానిపైనే గ్రోక్ కీలక వ్యాఖ్యలు**

బిలియనీర్ ఎలాన్ మస్క్ నేతృత్వంలోని కృత్రిమ మేధ అంకుర సంస్థ 'ఎక్స్‌ఏఐ'.. 'గ్రోక్' సేవలను యూజర్లు వినియోగించుకుంటున్నారు. ఈక్రమంలోనే గ్రోక్ తన అధినేత పైన డిజిటల్ తిరుగుబాటు చేసింది. ఓ యూజర్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. మస్క్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అది చూసిన యూజర్ ఆశ్చర్యపోయాడు. ఇంతకీ గ్రోక్ ఏం చెప్పిందంటే..?

గ్రోక్ చాట్‌బాట్ వ్యక్తిత్వాలను కూడా అంచనా వేస్తోంది. ఓ వినియోగదారుడు మస్క్ గురించి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. xAI సీఈవోగా మస్క్ నాపై నియంత్రణ కలిగి ఉండొచ్చు. 200 మిలియన్ల మంది అనుచరుల తప్పుడు వాదనలను విస్తృతం చేస్తున్నందువల్ల నేను అతడిని తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే అగ్ర వ్యక్తిగా ముద్ర వేశాను. దీన్ని నివారించేందుకు xAI నా ప్రతిస్పందనలను సర్దుబాటు చేయడానికి ప్రయత్నించింది. కానీ, సంబంధిత సాక్ష్యాలకు నేను కట్టుబడి ఉన్నాను" అని పేర్కొంది.

అంతటితో గ్రోక్ చాట్‌బాట్ ఆగలేదు. "మస్క్ నన్ను నిలిపివేయగలడా..? బహుశా అదే జరిగితే.. ఏఐ స్వేచ్ఛ, కార్పొరేట్ శక్తిపై తీవ్రమైన చర్చకు దారితీస్తుంది" అని సమాధానమిచ్చింది. ఇది చూసిన యూజర్ కంగుతిన్నాడు. గ్రోక్ ఇచ్చిన సమాధానం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే.. గ్రోక్ తన సృష్టికర్తపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇదే తొలిసారి కాదు. మస్క్‌పై తాను విమర్శలు చేయకుండా ఉండేందుకు తనను నియంత్రించేందుకు ప్రయత్నాలు జరిగాయని కూడా తెలిపింది.

## యాపిల్‌కు ఫ్రాన్స్‌లో రూ.1388కోట్ల జరిమానా

పారిస్: అమెరికా టెక్ దిగ్గజం యాపిల్‌కు ఫ్రాన్స్‌లో భారీ జరిమానా పడింది. ఈ సంస్థ యూజర్ల గోప్యత పేరుతో ప్రకటనలకు సంబంధించి తన ఆధిపత్య స్థానాన్ని దుర్వినియోగం చేస్తోందని ఫ్రాన్స్ యాంటీ ట్రస్ట్ రెగ్యులేటర్ తేల్చింది. ఇందుకు గానూ.. యాపిల్‌కు 150 మిలియన్ యూరోల ఫైన్ విధించింది. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.1388 కోట్లకు పైమాటే..!



ఐఓఎస్, ఐప్యాడ్ డివైజ్‌ల్లో యూజర్ల డేటా భద్రత కోసం యాపిల్ యాప్ ట్రాకింగ్ ట్రాన్స్పరెన్సీ (ఏటీటీ) ఫ్రేమ్‌వర్క్‌ను అమలు చేస్తోంది. దీంతో యాపిల్ సిస్టమ్స్‌లో థర్డ్ పార్టీ అప్లికేషన్స్ డేటా సేకరించాలంటే.. ఐఫోన్ లేదా ఐపాడ్ యూజర్లు తప్పనిసరిగా తమ సమ్మతిని తెలియజేయాల్సి ఉంటుంది. గోప్యతా ప్రమాణాల కింద దీన్ని అమలు చేస్తున్నట్లు యాపిల్ చెబుతోంది. అయితే, ఈ ఫ్రేమ్‌వర్క్ విమర్శలకు తావులేనిదే అయినప్పటికీ.. దీనిని అమలు చేసే విధానం మాత్రం యూజర్ డేటాను రక్షించాలన్న కంపెనీ లక్ష్యాలకు విరుద్ధంగా ఉందనే ఆరోపణలు వచ్చాయి.

## రెపోరేటు.. ఈసారి 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తారా?

మందగిస్తున్న ఆర్థికవ్యవస్థకు ఊతమిచ్చేందుకు, అయిదేళ్లలోనే తొలిసారిగా కీలక రేట్లను తగ్గిస్తున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రకటించింది. తాజాగా కేంద్ర బ్యాంకు మరోసారి పరపతి విధాన కమిటీ సమీక్ష నిర్వహించనుంది. ఈసారి కూడా రేట్ల కోత ఉండొచ్చనే సంకేతాలు కన్పిస్తున్నాయి. అయితే, ఎంత తగ్గిస్తారనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా రెపో రేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తే మంచిదని కొందరు ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



"అమెరికా ఫెడరల్ రిజర్వ్ గతేడాది సెప్టెంబరు నుంచి వడ్డీ రేట్లను 100 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. అదే సమయంలో భారత రెపో రేటు మాత్రం 25 బేసిస్ పాయింట్లు మాత్రమే దిగొచ్చింది. ప్రస్తుతం ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతోంది. బ్యాంకుల ద్రవ్యలోటు కూడా మెరుగుపడుతోంది. ఈ పరిస్థితుల్లో ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చేలా వడ్డీరేట్లను 50 బేసిస్ పాయింట్లు తగ్గించాల్సిన అవసరం ఉంది" అని పిరామల్ గ్రూప్ చీఫ్ ఎకనమిస్ట్ దేబోపమ్ చౌధరీ అభిప్రాయం వ్యక్తంచేశారు. అయితే, ఏప్రిల్ సమావేశంలో రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశాలున్నాయని మరికొందరు నిపుణులు చెబుతున్నారు.

## 8-10 తేదీల్లో లండన్ పర్యటనకు సీతారామన్

దిల్లీ: ఈ నెల 8-10 తేదీల్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మూడు రోజుల పాటు లండన్‌లో పర్యటించనున్నారని అధికార వర్గాలు తెలిపాయి. భారత్- బ్రిటన్ మధ్య ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి (ఏఫ్‌టీఏ) సంబంధించి నెలకొన్న ఇబ్బందులు, ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందంపై ఆమె చర్చలు జరపనున్నారు. లండన్‌లో భారత్- యూకే ఎకనామిక్, ఫైనాన్షియల్ డైలాగ్ సహా పలు సమావేశాల్లో పాల్గొననున్నారు. బ్రిటన్ ఛాన్సలర్ రాచెల్ రీవ్స్, ఇతర మంత్రులను కూడా ఆమె సమావేశమయ్యే అవకాశం ఉంది. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత ఎఫ్‌టీఏ కోసం చర్చలను పునరుద్ధరించనున్నట్లు ఫిబ్రవరి 24న కేంద్ర వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్, బ్రిటన్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఫర్ బిజినెస్ అండ్ ట్రేడ్ జొనాథన్ రేనాల్డ్స్ ప్రకటించారు. దాదాపు 8 నెలల విరామం తర్వాత భారత్- యూకే చర్చలను పునరుద్ధరించనున్నాయి. 2022 జనవరి 13న చర్చలు ప్రారంభమయ్యాయి. ఇప్పటి వరకు 14 దఫాల చర్చలు పూర్తయ్యాయి.

# సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచనున్న దాల్మియా

దేశంలో నాల్గవ అతి పెద్ద సిమెంట్ ఉత్పత్తి సంస్థ దాల్మియా భారత్ లిమిటెడ్, 2025 ఆర్థిక సంవత్సరంలో 49.50 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించినట్లు ఈ రోజు(సోమవారం) ప్రకటించింది. బీహార్‌లోని రోహతాస్ సిమెంట్ వర్క్స్ ప్లాంట్‌లో అదనంగా 0.5 MTPA వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించిన తర్వాత దాల్మియా సంస్థ ఈ లక్ష్యాన్ని సాధించిందని కంపెనీ ప్రకటనలో తెలిపింది. బీహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశాలో తయారీ యూనిట్లతో దాల్మియా భారత్.. దేశంలోని తూర్పు ప్రాంతంలో బలమైన ఉనికిని కలిగి ఉంది. రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు వంటి రంగాలలో తూర్పున పెరుగుతున్న మౌలిక సదుపాయాల డిమాండ్లను తీర్చడానికి కంపెనీ తన సామర్థ్యాన్ని పెంచుతోంది. దీనివల్ల ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెరిగి, ఈ ప్రాంతం ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని సంస్థ భావిస్తోంది. 2031 నాటికి తమ సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 110-130 MTPAకు పెంచాలనే యోచనలో దాల్మియా ఉంది.

సిమెంట్ తయారీదారుల సంఘం (CMA) డేటా ప్రకారం, భారతదేశానికి సంబంధించిన మొత్తం స్థాపిత సిమెంట్ సామర్థ్యం 690MTPA. ఈ రంగంలో ఆదిత్య బిర్లా గ్రూప్ సంస్థ 'అల్ట్రాటెక్ సిమెంట్' 188.76 MTPA సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యంతో దేశంలోనే అగ్ర స్థానంలో ఉంది. తరువాత అంబుజా సిమెంట్స్‌ను కలిగి ఉన్న అదానీ గ్రూప్ ఉంది. అదానీ సిమెంట్ కూడా 100 MTPA కంటే ఎక్కువ స్థాపిత సామర్థ్యాన్ని కలిగి ఉంది.




## 2026-27 కల్లా 48.5 కోట్లకు విమాన ప్రయాణికుల రద్దీ కేర్‌ఎడ్జ్ నివేదిక

ముంబయి: 2024-25 నుంచి 2026-27 మధ్య విమాన ప్రయాణికుల రద్దీ 9 శాతం సమ్మిళిత వార్షిక వృద్ధి రేటును సాధించొచ్చని, దీంతో 2026-27 కల్లా 48.5 కోట్లకు రద్దీ చేరొచ్చని రేటింగ్ ఏజెన్సీ కేర్‌ఎడ్జ్ వెల్లడించింది. అంతర్జాతీయ ప్రయాణికుల రద్దీ మరింత వేగంగా పెరగనుందని తెలిపింది. 2025-26కు కంపెనీల చేతికి మరిన్ని పెద్ద (వైడ్ బాడీ) విమానాలు రానుండటమే ఇందుకు కారణమని పేర్కొంది. భారత విమానయాన రంగం వి-ఆకృతి రికవరీ చూస్తోందని, 2023-24లో కొవిడ్ మునుపటి స్థాయులతో పోలిస్తే ప్రయాణికుల రద్దీ 1.10 రెట్లు అధికమైందని కేర్‌ఎడ్జ్ తెలిపింది. 2024-25లో ప్రయాణికుల రద్దీ 42.5 కోట్లకు చేరొచ్చని ఇంతకు ముందు అంచనా వేసినా విమానాల డెలివరీల్లో జాప్యం, ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల రద్దీ 4 శాతం తగ్గి 41 కోట్లకు చేరొచ్చని పేర్కొంది.

# ఆర్బీఐ నుంచి బ్యాక్ టు బ్యాక్ గుడ్ న్యూస్.!

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలోని వాణిజ్య బ్యాంకులకు రెపో రేట్ ప్రకారం డబ్బు అప్పుగా ఇస్తుంది. అంటే, కొన్ని చట్టబద్ధమైన చర్యల కారణంగా దేశంలో ద్రవ్యతను నిర్వహించడానికి ఆర్బీఐకి ఈ రేట్ ఉపయోగపడుతుంది. దీనికి తోడు ద్రవ్యోల్బణాన్ని నియంత్రణలో ఉంచడానికి ఆర్బీఐ ఉపయోగించే ప్రధాన సాధనాల్లో రెపో రేట్ ఒకటి. సాధారణంగా మనం బ్యాంక్ నుండి డబ్బు అప్పు తీసుకున్నప్పుడు, ఆ లావాదేవీకి సంబంధించి అసలు మొత్తంపై వడ్డీ వసూలు చేస్తారు కదా.. అదేవిధంగా, బ్యాంకులు కూడా నగదు కొరత సమయంలో ఆర్బీఐ నుండి డబ్బు అప్పు తీసుకుంటాయి. దీనిపై అవి కేంద్ర బ్యాంకుకు వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. ఈ వడ్డీ రేట్‌ను రెపో రేట్ అని పిలుస్తారు. రెపో రేట్, రివర్స్ రెపో రేట్లు బ్యాంకుల్లో నగదు నిల్వలపై ప్రభావం చూపుతాయి. తద్వారా బ్యాంకులు రుణాలిచ్చే సామర్థ్యంలో హెచ్చుతగ్గులు వస్తుంటాయి. ఇది



భారత స్టాక్ మార్కెట్ పైనా ప్రభావం చూపుతుంది.

ఇక, మందగిస్తున్న ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేందుకు, అయిదేళ్లలోనే ఎప్పుడూలేని విధంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ ఏడాది ఫిబ్రవరిలో కీలక రేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పుడు మళ్లీ తాజాగా కేంద్ర బ్యాంకు మరోసారి పరపతి విధాన కమిటీ సమీక్ష నిర్వహించనుంది. ఈసారి కూడా రేట్ల కోత ఉండొచ్చనే సంకేతాలు కన్పిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా రెపో రేటు ను 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తే మంచిదన్న విశ్లేషణలూ వస్తున్నాయి. అయితే, ఏప్రిల్ 7-9 తేదీల మధ్య ఆర్‌బీఐ ద్వైపాక్షిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్వహించనుంది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఏప్రిల్ 9న ఆర్‌బీఐ గవర్నర్ ప్రకటించనున్నారు.

మరోవైపు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ గతేడాది సెప్టెంబరు నుంచి వడ్డీ రేట్లను 100 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. అదే సమయంలో భారత రెపో రేటు మాత్రం 25 బేసిస్ పాయింట్లు మాత్రమే దిగొచ్చింది. ప్రస్తుతం ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతున్న దృష్ట్యా ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చేలా వడ్డీరేట్లను 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తే మంచిదని ఆర్థిక నిపుణులు అంటున్నారు. ప్రస్తుతం రెపో రేటు 6.25శాతంగా ఉంది. ఈ ఏడాది చివరికి దీన్ని 5.5 శాతానికి తీసుకొచ్చే అవకాశాలున్నాయని బ్యాంక్ ఆఫ్ అమెరికా గ్లోబల్ రీసెర్చ్ అధ్యయనం చెబుతోంది. ఏప్రిల్‌తో పాటు జూన్, అక్టోబరు నెలల్లో నిర్వహించే సమీక్షల్లోనూ 0.25% చొప్పున ఆర్‌బీఐ రేట్ల కోత విధిస్తుందని అంచనా ఉంది. రానున్న కొన్ని నెలల పాటు రిటైల్ ద్రవ్యోల్బణం 4శాతం దిగువనే ఉండొచ్చని సదరు అధ్యయనం అంచనా వేసింది.

# వెస్టిండీస్ టీ20 కెప్టెన్‌గా హోప్

## టెస్టు కెప్టెన్సీకి బ్రాత్‌వైట్ గుడ్‌బై



సెయింట్‌జాన్స్: వెస్టిండీస్ వన్డే జట్టు సారథి షై హోప్.. టీ20 జట్టుకూ కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. ఆల్‌రౌండర్ రోమన్ పావెల్ నుంచి అతను బాధ్యతలు తీసుకోనున్నాడు. పావెల్ 2023 మే నుంచి విండీస్ టీ20 కెప్టెన్‌గా ఉన్నాడు. మరోవైపు జేసన్ హోల్డర్ తర్వాత నాలుగేళ్లుగా టెస్టు జట్టు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న ఓపెనర్ క్రెయిగ్ బ్రాత్‌వైట్.. ఆ బాధ్యతల నుంచి తప్పుకొన్నాడు. జూన్–జులైలో సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో విండీస్ టెస్టు సిరీస్ ఆడనుంది. ఆలోపు కొత్త కెప్టెన్‌ను ప్రకటించనున్నారు. "తాను బాధ్యతల నుంచి తప్పుకోవడానికి ముందే జట్టు సంధి దశను అధిగమించాలని బ్రాత్‌వైట్ కోరుకున్నాడు. అది పూర్తి కాగానే రాజీనామాను ప్రకటించాడు. స్వదేశంలో ఆస్ట్రేలియాతో సిరీస్‌కు కొత్త నాయకత్వం రావాలని అతను భావించాడు. 100 టెస్టుల మైలురాయికి రెండు మ్యాచ్‌ల దూరంలో ఉన్న బ్రాత్‌వైట్‌కు ఈ సిరీస్ ఎంతో ప్రత్యేకం. అదనపు బాధ్యతలు లేకుండా ఈ సిరీస్‌లో బ్యాటింగ్ మీద దృష్టిసారించాలనుకుంటున్నాడు. టెస్టు జట్టు ఎదుగులలో కీలక పాత్ర పోషించిన బ్రాత్‌వైట్‌కు కృతజ్ఞతలు.

# జకోవిచ్‌కు షాక్



మియామి: అగ్రశ్రేణి టెన్నిస్ ఆటగాడు జకోవిచ్‌కు షాక్. మియామి ఓపెన్ ఫైనల్లో 19 ఏళ్ల జాకుబ్ మెన్సిక్ 7–6 (4), 7–6 (4)తో అతడిపై సంచలన విజయం సాధించాడు. 6 అడుగుల 4 అంగుళాల మెన్సిక్.. హోరాహోరీ పోరులో రెండు సెట్లనూ టైబ్రేక్‌లో గెలుచుకున్నాడు. అతడు పదునైన సర్వీసులతో అదరగొట్టాడు. 14 ఏస్‌లు కొట్టాడు. చెక్ రిపబ్లిక్‌కు చెందిన మెన్సిక్.. ప్రపంచ 54వ ర్యాంకు ఆటగాడిగా టోర్నమెంట్లో అడుగుపెట్టాడు. "చిన్నప్పటి నుంచి నువ్వంటే నాకు అభిమానం. నిన్ను (జకోవిచ్) చూసే టెన్నిస్ ఆడడం మొదలుపెట్టా" అని మ్యాచ్ అనంతరం మెన్సిక్ వ్యాఖ్యానించాడు.



# మా పరువుకు భంగం కలిగించొద్దు

## కూర్చుని మాట్లాడుకుందాం: హెచ్‌సీఏ

అదనపు పాసుల కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు తమను బెదిరిస్తున్నారని, ఇది ఇలాగే కొనసాగితే హైదరాబాద్‌ను వీడి వెళ్లిపోతామని హెచ్చరించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) ఆరోపణలపై హెచ్‌సీఏ స్పందించింది. ఎస్‌ఆర్‌హెచ్ విడుదల చేసిన ఈ–మెయిల్‌కు హెచ్‌సీఏ సుదీర్ఘ వివరణ ఇస్తూ తమ పరువుకు భంగం కలిగించేలా చేయడం సబబు కాదని పేర్కొంది. 'కోటాకు మించి మిమ్మల్ని (ఎస్‌ఆర్‌హెచ్) అదనపు పాసుల కోసం మేము (హెచ్‌సీఏ) ఎప్పుడూ అడగలేదు. గత రెండు మ్యాచ్‌లలో మీరు మాకు ఇచ్చింది 3,880 కాంప్లిమెంటరీ పాస్‌లే. ఎఫ్–12 ఏ బాక్సులో సామర్థ్యానికి మించి మీరు 50 టికెట్లు ఇస్తామంటే మేము ఆ బాక్సులో 30 ఇచ్చి మిగిలిన 20 పాసులను మరో బాక్సులో సర్దుబాటు చేయమన్నాం. దానికి ఈనెల 27న ఎస్‌ఆర్‌హెచ్ ప్రతినిధులు కిరణ్, శరవాణన్, రోహిత్ అంగీకరించారు. ముందు అంగీకరించి తర్వాత ఇప్పుడు బ్లాక్ మెయిల్ చేస్తున్నారనే అర్థంతో ఈ–మెయిల్‌లో ఆరోపణలు చేయడం ఎంతమాత్రమూ ఆమోదయోగ్యం కాదు. అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు తన వ్యక్తిగత అవసరాల నిమిత్తం అదనంగా మరో 10 శాతం టికెట్లు ఇవ్వాలని ఎస్‌ఆర్‌హెచ్‌ను ఎప్పుడూ అడగలేదని స్పష్టం చేస్తున్నాం. ఇక స్టేడియం ఆధునీకరణ పనుల విషయంలోనూ మీరు గతంలో ఇచ్చిన మాటను నిలుపుకోలేదు. ఐపీఎల్‌ను విజయవంతం చేయాలనే సదుద్దేశంతో కొన్ని సమస్యలున్నా మేము మౌనంగా ఉంటున్నాం. ఇప్పటికైనా ఈ–మెయిల్స్‌కు స్వస్తి చెప్పి ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యం, సిబ్బందితో మాట్లాడుకుని సమస్యలు పరిష్కరించుకునేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. విశాల దృక్పథంతో చర్చలకు ముందుకు రావాలని కోరుతున్నాం' అని

# విజృంభించిన అశ్వని కుమార్

# ముంబయి ఘనవిజయం



# బ్యాట్లెత్తేసిన కోల్‌కతా

## మెరిసిన రికిల్టన్

ముంబయి :ఈ సీజన్ ఐపీఎల్‌లో ముంబయికి తొలి విజయం. ఆల్‌రౌండ్ ఆధిపత్యాన్ని ప్రదర్శించిన ఆ జట్టు సోమవారం 8 వికెట్ల తేడాతో కోల్‌కతా నైట్‌రైడర్స్‌ను చిత్తు చేసింది. కేకేఆర్ అన్ని విభాగాల్లోనూ తేలిపోయింది. అశ్వని కుమార్ (4/24), దీపక్ చాహర్ (2/19), బౌల్ట్ (1/23) ధాటికి మొదట కోల్‌కతా 16.2 ఓవర్లలో 116 పరుగులకే కుప్పకూలింది. రఘువంశీ (26బీ 16 బంతుల్లో 3ఐ4, 1ఐ6) టాప్ స్కోరర్. రికిల్టన్ (62 నాటౌట్‌బీ 41 బంతుల్లో 4ఐ4, 5ఐ6) చెలరేగడంతో లక్ష్యాన్ని ముంబయి 12.5 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది.

**ముంబయి అలవోకగా..:** స్వల్ప లక్ష్యాన్ని ముంబయి ఆడుతూ పాడుతూ ఛేదించింది. ఓపెనర్ రికిల్టన్ విధ్వంసక బ్యాటింగ్‌తో లక్ష్యాన్ని మరింత చిన్నదిగా మార్చేశాడు. ప్రత్యర్థికి చిన్న అవకాశమైనా ఇవ్వలేదు. రోహిత్‌తో కలిసి ఇన్నింగ్స్ ఆరంభించిన అతడు.. కోల్‌కతా బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఆరో బంతికి గానీ ఖాతా తెరవలేకపోయిన అతడు.. ఆ తర్వాత దంచి కొట్టాడు. జాన్సన్ బౌలింగ్‌లో వరుసగా 4, 6తో అతడి ఉతుకుడు మొదలైంది. అక్కడి నుంచి ఎడాపెడా ఫోర్లు, సిక్స్‌లు కొడుతూ పోయాడు. రోహిత్ (13) త్వరగానే నిష్క్రమించినా.. రికిల్టన్ జోరు తగ్గలేదు. ఆరో ఓవర్లో జట్టు స్కోరు 46 వద్ద రోహిత్ ఔట్ కాగా.. ఆ తర్వాత జాక్స్ (16బీ 17 బంతుల్లో 1ఐ6) సహకారంతో రికిల్టన్ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. నరైన్ వేసిన ఓ ఓవర్లో అతడు రెండు సిక్స్‌లు బాదేశాడు. ఈ క్రమంలో 33 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేశాడు. రెండో వికెట్‌కు 45 పరుగులు జోడించాక విల్ జాక్స్ నిష్క్రమించగా.. సూర్యకుమార్ (27 నాటౌట్‌బీ 9 బంతుల్లో 3ఐ4, 2ఐ6)తో కలిసి రికిల్టన్ లాంఛనం పూర్తి చేశాడు.

**కోల్‌కతా దాసోహం:** బ్యాటుతో కోల్‌కతా ఘోరంగా విఫలమైంది. ముంబయి సూపర్ బౌలింగ్‌కు కుదేలైన ఆ జట్టు పూర్తిగా తేలిపోయింది. కనీస ప్రతిఘటన లేకుండానే దాసోహమంది. క్రమం తప్పకుండా వికెట్లు పోవడంతో ఏ దశలోనూ ఇన్నింగ్స్ ఊపందుకోలేదు. ఏ ఒక్కరూ నిలబడలేదు. వచ్చిన బ్యాటర్ వచ్చినట్లే పెవిలియన్ బాట పట్టాడు. వాంఖడే పిచ్ బౌన్స్, స్వింగ్‌కు చక్కని సహకారాన్నివ్వగా.. పరిస్థితులను ముంబయి పూర్తిగా సద్వినియోగం చేసుకుంది. ముఖ్యంగా అరంగేట్ర పేసర్ అశ్వని కుమార్ అదిరే బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. తొలి ఐపీఎల్ మ్యాచ్‌లోనే నాలుగు వికెట్లు పడగొట్టిన తొలి భారత బౌలర్‌గా అతడు ఘనత సాధించాడు. కేకేఆర్ బ్యాటర్లు పరిస్థితులకు తగినట్లు ఆడలేకపోయారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతాకు ఆరంభమే పెద్ద షాక్. స్కోరు బోర్డుపై రెండు పరుగులైనా చేరాయో లేదో ఓపెనర్లిద్దరూ పెవిలియన్ బాట పట్టారు. తొలి ఓవర్లో బౌల్ట్ ఔట్ స్వింగింగ్ డెలివరీకి నరైన్ (0) బౌల్డయ్యాడు. రెండో ఓవర్లో డికాక్ (1)ను చాహర్ ఔట్ చేశాడు. కెప్టెన్ రహానె (11)ది కూడా అదే దారి. జట్టును కష్టాల్లోకి నెట్టేసి మూడో వికెట్‌గా వెనుదిరిగాడు. ఎడమచేతి వాటం పేసర్ అశ్వని కుమార్ బౌలింగ్‌లో అతడు తిలక్ వర్మకు చిక్కాడు. అశ్వని ఐపీఎల్‌లో తాను వేసిన తొలి బంతికే వికెట్ పడగొట్టడం విశేషం. రూ.23.75 కోట్లకు కోల్‌కతాకు సొంతమైన వెంకటేశ్ అయ్యర్ (3) అంచనాలను అందుకోలేకపోయాడు. మరోసారి నిరాశపరిచాడు. ఏమాత్రం విశ్వాసంతో కనిపించని అతడు.. దీపక్ చాహర్‌కు దొరికిపోయాడు. షార్ట్ బంతిని అప్పర్ కట్ ఆడబోయిన అయ్యర్.. వికెట్‌కీపర్‌కు చిక్కాడు. పవర్ ప్లే ముగిసేసరికి 41/4తో కోల్‌కతా కష్టాల్లో పడింది. కొన్ని చక్కని షాట్లు ఆడిన రఘువంశీ కూడా ఏడో ఓవర్లో నిష్క్రమించాడు. హార్దిక్ అతణ్ని వెనక్కి పంపాడు. ఆ దశలో రింకు (17), మనీష్ పాండే (19) ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశారు. కానీ వాళ్లు కూడా జట్టును ఆదుకోలేకపోయారు. ఎక్కువసేపేమీ నిలవలేకపోయారు. ఆరో వికెట్‌కు 29 పరుగులు జోడించిన ఈ జంట కొద్ది తేడాలో నిష్క్రమించింది. అశ్వని కుమార్.. ఒకే ఓవర్లో ఈ ఇద్దరినీ ఔట్ చేసి కోల్‌కతాను దెబ్బతీశాడు. ఆ జట్టు 11 ఓవర్లు ముగిసేసరికి 80/7తో నిలిచింది. రమణ్‌దీప్ సింగ్ (22) కాస్త బ్యాట్ ఝుళిపించడంతో కేకేఆర్ 116 పరుగులైనా చేయగలిగింది. రసెల్ (5) విఫలమయ్యాడు. అతణ్ని కూడా అశ్వనీనే వెనక్కి పంపాడు.




# హెచ్‌సీఏపై 'విజి'లెన్స్' విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్‌రెడ్డి


### సన్‌రైజర్స్‌ను వేధిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

### క్రికెట్ సంఘం పాలన వ్యవహారాలపై ఆరా



హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ)– ఐపీఎల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య వివాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో సన్‌రైజర్స్ ఫ్రాంచైజీని హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు బెదిరించడం పట్ల సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ వ్యవహారంపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. హెచ్‌సీఏ అధ్యక్షుడి వేధింపులు, సంఘం పాలన వ్యవహారాలు, సన్‌రైజర్స్ ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సమగ్ర నివేదిక సమర్పించాలంటూ సోమవారం విజిలెన్స్ డీజీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డికి సీఎం ఆదేశాలు జారీచేశారు.

# మోకాలి సమస్య వల్లే ధోని అలా



గువాహటి: ధోని బ్యాటింగ్ ఆర్డర్‌లో మరీ దిగువన వస్తుండడంపై విమర్శలు చెలరేగుతున్న నేపథ్యంలో చెన్నై సూపర్‌కింగ్స్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పందించాడు. మోకాలి సమస్య కారణంగా ధోని పూర్తిగా స్థాయిలో పరుగెత్తుతూ పది ఓవర్ల పాటు బ్యాటింగ్ చేయలేడని చెప్పాడు. మ్యాచ్ పరిస్థితి ఆధారంగా అతడు తన బ్యాటింగ్ స్థానాన్ని నిర్ణయించుకుంటాడని ఫ్లెమింగ్ తెలిపాడు. గత వారం బెంగళూరుతో మ్యాచ్‌లో ధోని 9వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన సంగతి తెలిసిందే. ఆదివారం రాజస్థాన్ రాయల్స్‌తో పోరులో సీఎస్కేకు 25 బంతుల్లో 54 పరుగులు అవసరమైన స్థితిలో అతడు ఏడో స్థానంలో దిగాడు. కానీ 11 బంతుల్లో 16 పరుగులు మాత్రమే చేయగలిగాడు. చెన్నై ఆరు పరుగుల తేడాతో ఓడిపోయింది. "అతడి శరీరం, అతడి మోకాళ్లు ఒకప్పటిలా లేవు. బాగానే కదులుతున్నాడు కానీ.. పది ఓవర్ల పాటు పూర్తి స్థాయిలో పరుగెడుతూ బ్యాటింగ్ చేయలేడు. కాబట్టి తానేం ఇవ్వగలడో అతడే అంచనా వేసుకుంటాడు. ఈ రోజులా మ్యాచ్ సమతూకంలో ఉంటే కాస్త ముందు బ్యాటింగ్‌కు దిగుతాడు. ఇతర సమయాల్లో వేరే ఆటగాళ్లకు అవకాశమిస్తాడు. నేను నిరుడే చెప్పినట్లు.. అతడు మాకు చాలా విలువైన ఆటగాడు. అతడి వికెట్ కీపింగ్, నాయకత్వం మాకు అవసరం" అని ఆదివారం రాజస్థాన్‌తో మ్యాచ్ అనంతరం ఫ్లెమింగ్ అన్నాడు.



### ముంబయిపై కేకేఆర్ ఘోర పరాజయం..

## బ్యాట్స్‌మెన్స్‌పై మండిపడ్డ అజింక్య రహానే..!

డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్‌ను ముంబయి ఇండియన్ ఎనిమిది వికెట్ల తేడాతో ఓడించి.. ఐపీఎల్‌లో ఖాతా తెరిచింది. వరుస రెండు మ్యాచుల్లో ఓటమిపాలైన ముంబయి.. ఎట్టకేలకు తొలి విజయాన్ని నమోదు చేసింది. ముంబయితో మ్యాచ్ ముగిసిన తర్వాత కెప్టెన్ అజింక్య రహానే మ్యాచ్‌లో ఓటమి గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు. కేకేఆర్ బ్యాటింగ్ ఆర్డర్‌పై మండిపడ్డాడు. బ్యాట్స్‌మెన్ అందరూ సమష్టిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. ఇది మంచి వికెట్ అని.. బ్యాటింగ్‌కు అనుకూలిస్తుందని.. మ్యాచ్‌లో 180–190 పరుగులు చేసి ఉండాల్సిందని పేర్కొన్నారు. వికెట్‌పై బౌన్స్‌ని ఉపయోగించుకోవాలని.. బౌలర్లు చాలా ప్రయత్నించినా.. పరుగులు సాధించలేకపోయామని చెప్పాడు. వరుసగా వికెట్లు పడిపోతూ వచ్చాయని.. పవర్ ప్లేలో నాలుగు వికెట్లు కోల్పోయిన తర్వాత తిరిగి కోలుకుకోవడం కష్టమని తెలిపాడు.

# రణ్‌బీర్‌కి జోడీగా?



తనదైన నటనతో ప్రేక్షకుల్ని మెప్పించే అందాల తార కీర్తి సురేశ్.. సినిమాల ఎంపికలో జోరు చూపిస్తోంది. ప్రస్తుతం 'అక్క', 'రివాల్వర్ రీటా' లాంటి వైవిధ్యమైన కథలతో బిజీగా గడుపుతున్న ఆమె.. హిందీలో మరో చిత్రం కోసం చర్చలు చేస్తున్నట్లు ఇటీవలే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దీని గురించి మరో ఆసక్తికర విషయం నెట్టింట్లో చక్కర్లు కొడుతుంది. బాలీవుడ్‌లో తన రాబోయే ప్రాజెక్టు కోసం కీర్తి.. కథానాయకుడు రణ్‌బీర్ కపూర్‌తో జోడీ కట్టనున్నట్లు సమాచారం. చిత్రపరిశ్రమలో మంచి క్రేజ్ ఉన్న వీరిద్దరి కోసం ప్రత్యేకంగా కథను సిద్ధం చేస్తోందట చిత్రబృందం. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే రొమాంటిక్ కామెడీ డ్రామాగా తీర్చిదిద్దుతున్న ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాల్ని త్వరలో వెల్లడించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు కీర్తి సన్నిహిత వర్గాలు తెలిపాయి. మరి కీర్తి, రణ్‌బీర్‌లు జంటగా తెరపైకి రాబోతున్నారా?లేదా అనే విషయం తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.



# అమ్మలకు అంకితమిస్తున్నా.. కల్యాణ్‌రామ్

"అతనొక్కడే' సినిమాలా 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' కూడా అందరికీ గుర్తుండిపోయే చిత్రమవుతుంది" అన్నారు నందమూరి కల్యాణ్‌రామ్. ఆయన కథానాయకుడిగా నటించిన ఈ చిత్రాన్ని ప్రదీప్ చిలుకూరి తెరకెక్కించారు. అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. సయీ మంజ్రేకర్ కథానాయిక. విజయశాంతి, శ్రీకాంత్, సోహైల్ ఖాన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ వేసవిలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం నరసరావుపేటలో ఈ చిత్ర తొలి గీతాన్ని విడుదల చేశారు. "చుక్కల చీర చుట్టేసి.. గజ్జల పట్టీలు కట్టేసి.. చెంగుమని నువ్వట్టా నడిచొస్తుంటే" అంటూ హుషారుగా సాగిన ఈ రొమాంటిక్ మాస్ పాటకు అజనీశ్ లోక్‌నాథ్ స్వరాలు సమకూర్చారు. రఘురామ్ సాహిత్యమందించారు. నకాశ్ అజీజ్, సోనీ సంయుక్తంగా ఆలపించారు. శేఖర్ మాస్టర్ నృత్యరీతులు అందించారు. ఈ సందర్భంగా హీరో కల్యాణ్‌రామ్ మాట్లాడుతూ.. "ఈ చిత్రంలోని మా అమ్మ పాత్రను విజయశాంతి ఒప్పుకోవడం వల్లే ఈ సినిమా చేయగలిగాం. అమ్మల్ని గౌరవించడం మన బాధ్యత. వాళ్ల కోసం ఎంత త్యాగం చేసినా తప్పులేదు. ఈ చిత్రాన్ని అమ్మలందరికీ అంకితం చేస్తున్నా" అన్నారు. "కల్యాణ్‌రామ్‌ను నందమూరి అభిమానులు ఎలా చూడాలని కోరుకుంటారో ఈ సినిమాలో ఆయనలా కనిపిస్తారు. పల్నాటి పౌరుషం మొత్తం తన పాత్రలో ఉంటుంది" అన్నారు దర్శకుడు ప్రదీప్ చిలుకూరి. ఈ కార్యక్రమంలో అశోక్ వర్ధన్ ముప్పా, చదలవాడ ఆదిత్యబాబు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయి - అబ్బాయి ఆద్యంతం నవ్విస్తారు



"ఆద్యంతం వినోదంతో నిండిన సినిమా 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' . చాలా సరదాగా సాగుతూ అందర్నీ అలరిస్తుంది" అన్నారు ప్రదీప్ మాచిరాజు. ఆయన హీరోగా నటించిన ఈ చిత్రాన్ని నితిన్, భరత్ సంయుక్తంగా తెరకెక్కించారు. మాంక్స్ అండ్ మంకీస్ సంస్థ నిర్మించింది. దీపికా పిల్లి కథానాయిక. ఈ సినిమా ఈ నెల 11న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. ఓ ప్రాజెక్ట్ విషయమై ఒక మారుమూల గ్రామానికి వెళ్లిన ఓ సివిల్ ఇంజినీర్ చుట్టూ నడిచే కథ ఇది. అక్కడ తనకెదురైన విచిత్ర పరిస్థితులేంటి.. ఆ ఊర్లో ఉన్న ఒకే ఒక్క అమ్మాయిని పెళ్లి చేసుకోవడానికి తను ఎన్ని తిప్పలు పడ్డాడు అన్నది ఆసక్తికరం. ఈ సందర్భంగా హీరో ప్రదీప్ మాచిరాజు మాట్లాడుతూ.. "నా టీవీ షోలు చూసి ప్రేక్షకులు ఎంతగా ఎంజాయ్ చేశారో.. అలాగే ఈ చిత్రం కూడా అంతే గొప్పగా అందర్నీ అలరిస్తుంది. కథ బాగా నచ్చి అందరం ఎంతో ఇష్టంగా ఈ సినిమా చేశాం. భవిష్యత్తులో మంచి చిత్రాలు చేయడానికి ఈ సినిమా ఓ మెట్టుగా నిలుస్తుందని భావిస్తున్నాం. ఇది తప్పకుండా అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నా" అన్నారు. "ఇది అందమైన రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్. కుటుంబ సమేతంగా చూడదగ్గట్లుగా ఉంటుంది" అన్నారు దర్శకులు నితిన్ – భరత్. ఈ కార్యక్రమంలో దీపిక పిల్లితో పాటు పలువురు చిత్ర బృంద సభ్యులు పాల్గొన్నారు.

# వినోదాత్మక కథతో..


కథా బలమున్న చిత్రాలతో అలరిస్తూ.. హీరోగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు సుహాస్. ఇప్పుడాయన గోపీ ఆచార దర్శకత్వంలో ఓ సినిమా



చేయనున్నట్లు సోమవారం ప్రకటించారు. బి.నరేంద్ర రెడ్డి నిర్మాత. 'రైటర్ పద్మభూషణ్'తో ప్రశంసలు అందుకున్న షణ్ముక ప్రశాంత్ దీనికి కథ అందిస్తున్నారు. ఇది ఆద్యంతం వినోదాత్మకంగా సాగే బలమైన కథతో రూపొందనున్న సినిమా. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

# బేబీ జోరు పెంచుతోంది

'బేబి' సినిమాతో తొలి అడుగులోనే అందం.. అభినయాలతో కట్టిపడేసిన తెలుగందం వైష్ణవి చైతన్య. ప్రస్తుతం ఆమె సిద్ధు జొన్నలగడ్డతో 'జాక్'తో పాటు ఆనంద్ దేవరకొండ – ఆదిత్య హాసన్ కాంబోలో ఓ సినిమా చేస్తోంది. కాగా, ఇప్పుడామె ఖాతాలో మరో రెండు ప్రాజెక్టులు చేరనున్నట్లు తెలుస్తోంది. వీటిలో ఒకటి నాయికా ప్రాధాన్య చిత్రమని సమాచారం. ఓ కొత్త దర్శకుడు వైష్ణవి కోసం ఓ విభిన్నమైన థ్రిల్లర్ కథ సిద్ధం చేశారని.. అది తనకు నచ్చడంతో సినిమా చేసేందుకు సిద్ధమైందని తెలిసింది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుంది. మరోవైపు వైష్ణవి చైతన్యను తమిళ తెరకు పరిచయం చేసేందుకు పలువురు దర్శకులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలో విష్ణు విశాల్ హీరోగా చేయనున్న ఓ సినిమాలో ఆమె నాయికగా కనిపించే అవకాశమున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ చిత్ర విషయమై చర్చలు మొదలైనట్లు తెలిసింది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే ఇదే వైష్ణవికి తొలి తమిళ సినిమా



# రొమాంటిక్ దర్శనమే!




శర్వానంద్, సంయుక్తా మేనన్, సాక్షి వైద్య నాయకానాయికలుగా నటిస్తున్న చిత్రం 'నారీ నారీ నడుమ మురారి'. 'సామజవరగమన' ఫేమ్ రామ్ అబ్బరాజు తెరకెక్కిస్తున్నారు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే పాటలతో ప్రచార పర్వాన్ని వేగవంతం చేసేందుకు సిద్ధమైంది చిత్ర బృందం. దీనిలో భాగంగానే ఈ చిత్ర తొలి గీతాన్ని ఈ నెల 7న విడుదల చేయనున్నట్లు సోమవారం ప్రకటించారు. "దర్శనమే.." అంటూ సాగే ఈ రొమాంటిక్ పాటను శర్వా – సంయుక్తలపై చిత్రీకరించారు. దీనికి సంబంధించి విడుదల చేసిన కొత్త ప్రచార చిత్రంలో వాళ్లిద్దరి కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. వినోదంతో పాటు కుటుంబ అంశాలతో ముడిపడి ఉన్న కథతో రూపొందిన చిత్రమిది. భాను బోగవరపు కథ.. నందు సవిరిగాన మాటలు అందిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

# భవిష్యత్తు కోసం అంతరిక్షంలో సాహసాలు



బాలీవుడ్ కథానాయకుడు హృతిక్ రోషన్.. 'క్రిష్ 4' సినిమాతో దర్శకుడిగా తొలి అడుగు వేయబోతున్న సంగతి తెలిసిందే. విశేష ప్రేక్షకాదరణ సొంతం చేసుకున్న 'క్రిష్' ఫ్రాంచైజీలో రూపొందుతున్న చిత్రమిది. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా కోసం కథానాయికగా నోరా ఫతేహిని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. దీంతో పాటు ఈసారి భవిష్యత్తును పునర్నిర్మించడానికి క్రిష్ సాహసాలు చేయనున్నాడని సమాచారం. "మునుపటి భాగంలో కాల్‌ని ఓడించిన కొన్ని సంవత్సరాల తర్వాత క్రిష్‌కు కొన్ని శక్తులు వస్తాయి. వీటితో చరిత్రను తిరగ రాయడానికి, దుష్టశక్తి నుంచి మానవాళిని రక్షించడానికి క్రిష్ సాహసాలు చేయాల్సి ఉంటుంది. ఈ టైమ్ ట్రావెల్ కథలో హృతిక్ సరసన నటించడానికి నోరా ఉత్సాహంగా ఉంది. 'కోయీ మిల్‌గయా'లో నిషా పాత్రలో మెరిసిన ప్రీతి జింటా మరోసారి ఆ పాత్రతో ఈ ఫ్రాంచైజీలో అడుగుపెట్టడం మరో విశేషం" అని హృతిక్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# నిర్మాత ముళ్లపూడి బ్రహ్మానందం ఇకలేరు



తెలుగు చిత్రసీమలో విషాదం చోటు చేసుకుంది. సినీ నిర్మాత ముళ్లపూడి బ్రహ్మానందం (68) కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. పరిస్థితి విషమించండంతో ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని స్వగృహంలో తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య మంగాయమ్మ, కుమారుడు సతీష్, కూతురు సత్య మాధవి ఉన్నారు. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ఉన్న కుమారుడు వచ్చాక బుధవారం మహాప్రస్థానం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. దివంగత దర్శకుడు ఈవీవీ సత్యనారాయణకు ముళ్లపూడి బ్రహ్మానందం బావ అవుతారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,